A

PROJECT REPORT ON

# RIGHTEOUS IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

PODILI THIMOTHY

(Register No: KBIIMD19410)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

# CERTIFICATE

This is to certify that dissertation entitled "RIGHTEOUS IN THE BIBLE embodies the original work done by PODILI THIMOTHY (Regd.No: KBIIMD19410) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name:  PODILI THIMOTHY

Regd.No. KBIIMD19410

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

PODILI THIMOTHY

# DECLARATION

I here by declare that this dissertation entitled "RIGHTEOUS IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

# INDEX

## (విషయ సూచిక)

(1). బైబిల్ నందున్న నీతిమంతులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

**** ఎవరు నీతిమంతులు?*** *అపోస్తలుడైన పౌలు "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" అని వ్రాసి అపివేయలేదు ఈ మాటకు ముందు వెనుక ఎంతో గొప్పవివరణ కూడా ఇచ్చారు... పౌలు అంటారు... దేవునియందు విశ్వాసమునకు వేరుగా "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" అని... స్వతహాగా ఈ నరులు ఏదేను నుండి బయటకి వచ్చినాటినుండి ఎంతో కొంత మొత్తంలో పాపముచే ఎలబడుతూ ఉన్నారు. దేవుని విషయాలు గ్రహించలేకున్నారు... దేవుని వెతకలేకున్నారు... త్రోవతప్పిపోయినవారిగా ఉన్నారు... పనికిమాలినవారిగా ఉన్నారు... తెరచిన సమాధి వంటివారిగా ఉన్నారు... వీరి నాలుకలో విషమున్నది... ఇతరుల రక్తం చిందించేందుకు వీరు పరుగులు తీస్తుంటారు... శాంతి మార్గం మరచిపోయారు... దేవుని భయం విడచిపెట్టారు... వారు వీరు అని కాదు అందరు ఇలానే తయారుఅయ్యారు. మరి ఇలాంటివారిని నీతిమంతులు అని అనగలమా...? లేదు. అందుకే పౌలుగారు "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" అనే పాతనిబంధన వాక్యమునే మనకి గుర్చుచేసారు. (రోమీయులకు వ్రాసిన పత్రిక 3వ అధ్యాయము). అ తరువాత ఇదే విషయాన్ని కొనసాగిస్తూ... ఈ అనీతిమంతుడైన నరులు నీతిమంతులుగా ఎలా మారతారో కూడా వివరించారు... గమనించండి... పౌలు దేవునికి వేరుగా నీతిమంతులు లేరు అని అన్నారు... అంటే... దేవునిలోని వారు నీతిమంతులే అని కదా. పౌలు విశ్వాసానికి వేరుగా నీతిమంతులు లేరు అని అన్నారు... అంటే... విశ్వాసములోని వారు నీతిమంతులే అని కదా. రోమా పత్రిక 3:24.... "కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు".*

*విశ్వసించినవారు, క్రీస్తునందు ఉన్నవారు క్రిస్తులో ఉన్న విమోచనం ద్వారా... విమోచించబడి, ఉచితముగానే నీతిమంతులుగా మారుతున్నారు.*

*ఎవ్వరు నీతిమంతులు...?*

*(1). విశ్వసించిన వారు నీతిమంతులు, క్రీస్తులో ఉన్నవారు నీతిమంతులు. ( రోమా 3:24 ).*

*(2). యేసుక్రీస్తువారి రక్తముతో కడగబడిన వారు నీతిమంతులు" ( రోమా పత్రిక 5:9 ).*

*(3). దేవుని ఆత్మద్వారా పరిశుద్ధపరచబడిన వారు నీతిమంతులు"( 1 కోరింధి 6:11 ).*

*(4). విశ్వాసపు క్రియలు కలిగినవారు వారు నీతిమంతులు"( యాకోబు 2:25 ).*

*ఇలాంటి వారిని మనం జ్ఞాపకము చేసుకున్నప్పుడు వారు వారివారి జీవిత అనుభవాలను బట్టి మనకి ఎన్నో విషయాలు నేర్పిస్తారు. అవి అన్ని మనకి ఆశీర్వాదకరమగును. లోకమును, లోకస్తులను జ్ఞాపకము చేసుకోవటము వాల్ల మేలైన ప్రయోజనము ఏమివు ఉండదు. వారు మనకి ఏమి మంచి నేర్పిస్తారు... అందుకే... దుష్టుల ఆలోచనలు వినవద్దు అని, వారు కూర్చున్న చోట కుర్చోవద్దు అని వాక్యం హెచ్చరిస్తుంది. ( 1వ కీర్తన ). "నీతిమంతుని జ్ఞాపకముచేసికొనుట ఆశీర్వాదకరమగును భక్తిహీనుల పేరు అసహ్యాత పుట్టించును" అవును... " భక్తిహీనుల పేరు అసహ్యాత పుట్టించును " అందుకే, భక్తిహినుల పేర్లు జీవగ్రంధంలో వ్రాయటానికి కూడా దేవుడు ఇష్టపడరు. భక్తిహీనుల పేర్లు దేవునికే అంత అసహ్యాత పుట్టింస్తాయి.*

"నీతిమంతుని జ్ఞాపకముచేసికొనుట ఆశీర్వాదకరమగును" విశ్వాసులను జ్ఞాపకము చేసుకోండి, యేసురక్తముతో కడుగబడినవారిని జ్ఞాపకము చేసుకోండి, ఆత్మ నింపుదలగల వారిని జ్ఞాపకము చేసుకోండి, విశ్వాసపు క్రియలుగల వారిని జ్ఞాపకము చేసుకోండి - అలాంటి వారు మనలను కదిలిస్తారు, మనలను ఉజ్జీవింపజేస్తారు, మనకి మార్గనిర్దేశం చేస్తారు. దేవుడు తన మహా ప్రేమచేత యేసు క్రీస్తు ప్రభువు వారిని ఈ భువిపైకి పంపి మన అందరి పాపక్షమాపణ నిమిత్తం తన అమూల్యమైన నిర్దోషమైన రక్తమును కార్చి శాపగ్రస్థమైన సిలువలో తన ప్రాణమును పెట్టుట ద్వారా మనిషికి మహా గొప్ప ఆశీర్వాదం అయిన రక్షణను అనుగ్రహించాడు. నీతి లేని లోకంలో నీతిమంతుని క్రయధనము వలన నీతి ప్రవేశించింది. శాపగ్రస్తమైన మనిషి జీవితం దేవుని ప్రేమను బట్టి ఆశీర్వాదంతో నింపబడింది. ఆయన యందు విశ్వసించుట వలన నీతిమంతుని గా ఎంచబడు భాగ్యం మనకు దక్కింది. అటువంటి శ్రేష్ఠమైన రక్షణ ద్వారా నీతిమంతులుగా తీర్చబడిన మన సంతోషం దేవుని సన్నిధి. దీనిలో మనం సంతోషించి ఆనందించుట ఎంతో భాగ్యం. నీతిమంతులు సంతోషించుదురు గాక వారు దేవుని సన్నిధిని ఉల్లసించుదురు గాక వారు మహదానందము పొందుదురు గాక. కీర్తనలు 68:3 నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులుగలవాడు వినునుగాక. మత్తయి 13: 43. దేవుని రాజ్యములో తేజరిల్లు ధన్యత తేజోమయుడైన సర్వోన్నత స్థలములలో నివసించు వాడైన యేసుక్రీస్తు ప్రభువు ద్వారా మనకు అనుగ్రహించిన దేవ దేవుని కొనియాడి ఆరాధించుటయే శ్రేష్ఠము.

నీతిమంతులు సూర్యునిలా తేజరిల్లుతారు. ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపు ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయు వారికి విరోధముగా ఉన్నది.నీతిమంతులకు మేలు కలుగును, వారు తమ క్రియల ఫలము అనుభవింతురు' అని యెషయా ప్రవక్త ఉద్ఘాటించాడు. "నీతిమంతులు పోవుమార్గము సమముగా ఉండును" అని కూడా ఆయన చెప్పాడు. (యెషయా 3:10; 26:7) దీన్ని బట్టి, మన క్రియలు మంచి ఫలితాలనివ్వాలంటే, దేవుని దృష్టిలో సరైనదేదో దానిని మనం తప్పనిసరిగా చేయాలని స్పష్టమౌతోంది. అయితే, నీతిమంతుల మార్గములో మనమెలా నడవవచ్చు? అలా నడిచినప్పుడు ఎలాంటి ఆశీర్వాదాలు వస్తాయని మనమెదురు చూడవచ్చు? దేవుని నీతిమంతమైన ప్రమాణాలకు పొందికగా మనం నడుచుకోవడం వల్ల ఇతరులు ఎలా ప్రయోజనం పొందగలరు? ఈ ప్రశ్నలకు జవాబులు బైబిలు పుస్తకమైన సామెతలు 10వ అధ్యాయంలో, ప్రాచీన ఇశ్రాయేలు రాజు సొలొమోను నీతిమంతులను దుష్టులను తారతమ్యం చేస్తూ ఇస్తున్నాడు. ఆయనలా చెబుతున్నప్పుడు "నీతిమంతుని," "నీతిమంతుడు," "నీతిమంతుల," "నీతిమంతులు" అన్న మాటలను మొత్తం 13 సార్లు ఉపయోగించాడు. ఈమాటలు 15వ వచనం నుండి 32వ వచనం వరకు మొత్తం తొమ్మిదిసార్లు కనిపిస్తాయి. కాబట్టి సామెతలు 10:15-32 వచనాలను పరిశీలించడం మనకు ప్రోత్సాహకరంగా ఉంటుంది.

## 2. నీతిమంతుల జీవిత వివరణను ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

*నీతిమంతుల ప్రాముఖ్యతను బైబిల్ నందు దేవుడు తెలియజేస్తున్నాడు. "ధనవంతుని ఆస్తి వానికి ఆశ్రయపట్టణము, దరిద్రుని పేదరికము వానికి నాశనకరము. నీతిమంతుని కష్టార్జితము జీవదాయకము, భక్తిహీనునికి కలుగు వచ్చుబడి పాపము పుట్టించును" అని ఆయన అంటున్నాడు.— సామెతలు 10:15,16. బలమైన పట్టణంలో నివసించేవారికి ఆపట్టణం కొంతమేరకు రక్షణనిచ్చినట్లే, సిరిసంపదలు జీవితంలో ఎదురయ్యే కొన్ని అనిశ్చితమైన పరిస్థితుల నుండి రక్షణనివ్వగలవు. ఎదురుచూడని పరిణామాలు ఏర్పడినప్పుడు పేదరికం వినాశకరంగా ఉండగలదు. (ప్రసంగి 7:12) అయితే, జ్ఞానియైన రాజు ఐశ్వర్యంలోనూ, పేదరికంలోనూ ఉన్న ప్రమాదాన్ని కూడా సూచిస్తుండవచ్చు. ధనికుడు తన ఆస్తి "ఆశ్రయపట్టణము"వంటిదని అనుకుని, తనకున్న విలువైన సంపదలపైనే పూర్తిగా ఆధారపడడానికి మొగ్గు చూపుతుండవచ్చు. (సామెతలు 18:11) పేదవాడు తన పేదరికం తన భవిష్యత్తును నిరాశాజనకంగా చేస్తుందని తప్పుగా దృష్టిస్తుండవచ్చు. అలా, ఇద్దరూ దేవుని ఎదుట మంచి పేరును సంపాదించుకోలేకపోతారు. మరొకవైపు, నీతిమంతుడికి భౌతిక సంపదలు అతి ఎక్కువగా ఉన్నా అతి తక్కువగా ఉన్నా, ఆయన నీతిమంతమైన క్రియలు ఆయనను జీవానికి నడిపిస్తాయి. ఎలాగంటే, ఆయన తనకున్నదానితో తృప్తిపడతాడు. తన ఆర్థిక స్తోమత, దేవుని ఎదుట తనకున్న స్థానానికి భంగం కలిగించడానికి అనుమతించడు.*

*నీతిమంతుడు ధనికుడైనా పేదవాడైనా సరే, ఆయన జీవన విధానం ఆయనకిప్పుడు సంతోషాన్నిస్తుంది, భవిష్యత్తులో నిత్యజీవమనే నిరీక్షణనిస్తుంది. (యోబు42:10-13). దుష్టుడుసిరిసంపదలను సంపాదించినా వాటి నుండి ప్రయోజనం పొందడు. దానికున్న సంరక్షణా శక్తికి కృతజ్ఞుడై ఉంటూ దేవుని చిత్తానికి పొందికగా నడిచే బదులు, పాపపు జీవితాన్ని గడిపేందుకు తన సంపదలను ఉపయోగిస్తాడు. ఉపదేశము [క్రమశిక్షణ] నంగీకరించువాడు జీవమార్గములో ఉన్నాడు గద్దింపునకు లోబడనివాడు త్రోవ తప్పును" అని అంటూ ఇశ్రాయేలు రాజు కొనసాగిస్తున్నాడు. (సామెతలు 10:17) ఈవచనాన్ని రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చని ఒక బైబిలు పండితుడు సూచిస్తున్నాడు. ఒక అర్థం ఏమిటంటే, క్రమశిక్షణకు లోబడుతూ, నీతిని అనుసరిస్తూ ఉండే వ్యక్తి జీవపు మార్గంలో ఉన్నాడు; అయితే, గద్దింపును పెడచెవినబెట్టే వ్యక్తి ఆమార్గం నుండి తొలగిపోతాడు. "క్రమశిక్షణను అనుసరించే వ్యక్తి [ఉంచే మంచి మాదిరి ఇతరులకు ప్రయోజనాన్ని చేకూర్చుతుంది కాబట్టి ఆయన వారికి] జీవపు మార్గాన్ని చూపిస్తాడు, అయితే, దిద్దుబాటును నిర్లక్ష్యం చేసేవారెవరైనా సరే వారు ఇతరులను తప్పుదోవపట్టిస్తారు" అని కూడా అర్థం చేసుకోవచ్చు. (సామెతలు10:17, న్యూ ఇంటర్నేషనల్ వర్షన్) ఏ అర్థం తీసుకున్నా సరే, మనం క్రమశిక్షణను అనుసరించి గద్దింపును నిర్లక్ష్యం చేయకుండా ఉండడం ఎంత ప్రాముఖ్యం! తర్వాత సొలొమోను ఒకే విషయాన్ని తెలుపుతున్న రెండు భాగాలు గల సామెతను చెబుతున్నాడు. రెండవ భాగం మొదటి భాగాన్ని నొక్కి చెబుతుంది. "అంతరంగమున పగ ఉంచుకొనువాడు అబద్ధికుడు" అని ఆయన అంటున్నాడు.*

*ఒక వ్యక్తి తన హృదయంలో మరొక వ్యక్తి మీద ద్వేషాన్ని పెంచుకుని, తియ్యని మాటలతో లేక ముఖస్తుతితో మరుగు చేస్తున్నట్లయితే, అతడు వంచకుడు, "అబద్ధికుడు." అందుకే, "కొండెము ప్రచురము చేయువాడు బుద్ధిహీనుడు" అని కూడా జ్ఞానియైన సొలొమోను రాజు అంటున్నాడు. (సామెతలు 10:18) కొందరు తమకున్న ద్వేషాన్ని దాచక, తాము ద్వేషించే వ్యక్తి గురించి తప్పుడు ఆరోపణలను చేస్తారు, లేదా వారి మంచి పేరును పాడుచేసే వ్యాఖ్యానాలను ప్రచారం చేస్తారు. అది మూర్ఖత్వం, ఎందుకంటే కొండెములు చెప్పి ప్రచారం చేసినంత మాత్రాన ఆవ్యక్తి యొక్క నిజమైన వ్యక్తిత్వం మారదు. శ్రద్ధగా విని గ్రహించే వ్యక్తి, ఆమాటల వెనుకవున్న దురుద్దేశాన్ని గ్రహిస్తాడు, కొండెములు చెప్పే ఆవ్యక్తిని గురించి తక్కువగా ఎంచుతాడు. అబద్ధాన్ని ప్రచారం చేసేవ్యక్తి ఆవిధంగా తనకు తాను హాని కలిగించుకుంటాడు. మోసం చేయడం గానీ కొండెములు చెప్పడం గానీ నీతిమంతమైన పని కాదు. "నీ హృదయములో నీ సహోదరుని మీద పగపట్టకూడదు" అని దేవుడు ఇశ్రాయేలీయులకు చెప్పాడు. (లేవీయకాండము 19:17) "మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థనచేయుడి" అని యేసు తన శ్రోతలకు ఉపదేశించాడు. (మత్తయి 5:44,45) మన హృదయంలో ద్వేషాన్ని నింపుకునే బదులు ప్రేమను నింపుకోవడం ఎంత మేలు! నాలుకను అదుపులో ఉంచుకోవలసిన అవసరాన్ని నొక్కి చెబుతూ, జ్ఞానియైన రాజు అన్నాడు: "విస్తారమైన మాటలలో దోషముండక మానదు తన పెదవులను మూసికొనువాడు బుద్ధిమంతుడు."సామెతలు 10:19.*

"బుద్ధిహీనులు విస్తారముగా మాటలాడుదురు." (ప్రసంగి 10:14) అతని "నోరు మూఢవాక్యములు కుమ్మరించును." (సామెతలు 15: 2) ఎక్కువగా మాట్లాడే ప్రతివ్యక్తీ మూర్ఖుడని కాదు. కానీ అతిగా మాట్లాడే వ్యక్తి హానికరమైన వదంతులు లేదా పుకార్లు వ్యాప్తికావడానికి కారకుడవడం చాలా సులభం! పేరు పాడైపోవడానికి, మనస్సు నొచ్చుకోవడానికి, సంబంధాలు దెబ్బతినడానికి, అంతెందుకు శారీరకంగా కూడా దెబ్బలు పడడానికీ కూడా తరచూ మూర్ఖపు మాటలు కారణమౌతున్నాయి. "విస్తారమైన మాటలలో పాపం దొర్లక మానదు." (సామెతలు 10:19, ఏన్ అమెరికన్ ట్రాన్స్‌లేషన్) అంతేకాక, ప్రతివిషయం గురించి ఏదో ఒక వ్యాఖ్యానం చేసే వ్యక్తి దగ్గరుండడం చాలా చిరాకు కలిగిస్తుంది. కనుక మనం అతిగా మాట్లాడకుండా ఉందాం. అబద్ధాలు చెప్పకుండా ఉండడమే కాక, ఆచితూచి మాట్లాడేవాడు వివేచనాపూర్వకంగా ప్రవర్తిస్తున్నాడు. ఆయన మాట్లాడే ముందు ఆలోచిస్తాడు. యెహోవా మార్గాల మీద తనకున్న ప్రేమ, తన తోటి మానవులకు సహాయం చేయాలన్న నిజమైన కోరికల చేత పురికొల్పబడినవాడై, తాను మాట్లాడే మాటలు ఇతరులపై చూపగల ప్రభావాన్ని లెక్కలోకి తీసుకుంటాడు. ఆయన మాటలు ప్రేమపూర్వకంగా దయాపూర్వకంగా ఉంటాయి. ఇతరులను సంతోషపెట్టేలా సహాయకరంగా ఉండేలా మాట్లాడడమెలాగన్నది ధ్యానిస్తాడు. ఆయన మాట "చిత్రమైన వెండి పళ్లెములలో నుంచబడిన బంగారు పండ్లవంటిది," అన్నివేళలా నేర్పు గలదై ఉంటుంది, మర్యాదగా ఉంటుంది.— సామెతలు 25:11.

## 3. నీతిమంతుల జీవితములనుండి గ్రహించిన విషయములు.

***అబ్రాహాము జీవితము నుండి గ్రహించిన విషయములు.***

*అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను. (ఆది 15:6) పరిశుద్ధ గ్రంథములోని మూల వాక్యాలలో ఇదొకటి. నూతన నిబంధనలో మూడు పుస్తకాలలో ఈమాట తిరిగి వ్రాయబడింది. ( రోమా 4: 3,9,22; గలతీ 3:6; యాకోబు 2:23). "నమ్మెను" అనేమాట "ఆమెన్" అనేమాట ఒకే మూలపదమునుండి వచ్చింది. అంటే పరిశుద్ధ గ్రంథములో ప్రస్తావించబడిన "ఆమెన్" అనే మాట మొట్టమొదటిగా ఇక్కడ వాడబడింది. అయితే, మనకొక సందేహం కలుగవచ్చు. కల్దీయుల దేశములోనున్నప్పుడు దేవుని మాటలు నమ్మకుండానే ఆయన యింతదూరం వచ్చాడా? అవును. తప్పకుండా నమ్మే వచ్చాడు. అయితే, ఆ నమ్మిక ఇక్కడ దృఢనిశ్చయం లేదా పరిపూర్ణం చేయబడింది.*

*ఎట్లా అంటే? కల్దీయుల దేశములోనున్నప్పుడు వారి శరీరం సంతానం కలగడానికి అనుకూలంగానే వుంది. పరిస్థితులన్నీ అనుకూలముగా నున్నప్పుడు, నమ్మడం గొప్పవిషయమేమి కాదు. అయితే, ఇప్పుడట్లా లేదు. శరీరం మృతతుల్యమయ్యింది. శారాకు స్త్రీ ధర్మం నిలచిపోయింది. ఇక వారసుని కొరకు నిరీక్షించడానికంటూ ఏ ఆధారం వారికి లేదు. అబ్రాహాము విశ్వాసము కలిగి యుండడానికి భౌతిక పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేనేలేవు అనే వాస్తవమును ప్రాముఖ్యముగా మనము గుర్తించాలి.*

*“నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను. మరియు అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారాగర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని, అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమునుగూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను. (రోమా 4:18-21). ఈ రీతిగా అబ్రాహాము నమ్మిక స్థిరపరచబడింది. అయితే ఇప్పుడు ఆకాశ నక్షత్రములవలే నీ సంతానమును విస్తరింపచేస్తాను అని దేవుడు చెబితే, అందుకు అతని శరీరం సహకరించే పరిస్థితి లేకపోయినా గాని, అబ్రాహాము “ఆమెన్” అంటున్నాడు. అనగా “అట్లానే జరుగును గాక!” దేవునిని నమ్మడం అంటే ఇదే. ఈ నమ్మకాన్నే దేవుడు అతనికి నీతిగా ఎంచాడు. మరొకమాటలో చెప్పాలంటే అబ్రాహామును దేవుడు అంగీకరించాడు.*

*అబ్రాహాము దేవునితో సరియైన సంబంధముతో జీవించగలిగాడు. పాపపు స్వభావము కలిగిన మనుష్యులు తమనుతాము పవిత్రులుగా మార్చుకొనలేరు. తమలో నీతివంతమైన స్వభావాన్ని సృష్టించుకోలేరు. తమ సత్కార్యాలు మీద ఆధారపడి దేవుని దగ్గర నిర్దోషులుగా నిలవలేరు. అందుకే యోబు ఈ రీతిగా ప్రశ్నిస్తున్నారు. నరుడు దేవుని దృష్టికి ఎట్లు నిర్దోషియగును? (యోబు 9:2)*

*నరుడు దేవుని దృష్టికి నీతిమంతుడు ఎట్లు కాగలడు? స్త్రీకి పుట్టినవాడు ఆయన దృష్టికి ఎట్లు శుద్ధుడుకాగలడు? (యోబు 25:4). దేవుని యందలి విశ్వాసము ద్వారానే నీతిమంతుడు కాగలడు. దేవుని యందలి సంపూర్ణ విశ్వాసములో అనుమానము, సంశయమునకు తావుండదు. ధర్మక్రియలకు విశ్వాసములో స్థానము లేదు. నిజమైన విశ్వాసము స్వశక్తిపై ఆధారపడక, సంపూర్ణముగా దేవునిపైనే ఆధారపడుతుంది. దేవుడిచ్చిన శక్తి, జ్ఞానము, అభిషేకము ద్వారానే నిజమైన క్రైస్తవులముగా జీవించగలము. మన నీతి క్రియలు, స్వనీతి దేవుని దృష్టిలో మురికి గుడ్డతో సమానము. "ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు దేవుని వెదకువాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు ( రోమా 3:10-12). దానికిగల కారణమేమిటి? "తనకొరకు కనిపెట్టువాని విషయమై నీవు తప్ప తన కార్యము సఫలముచేయు మరి ఏ దేవునిని ఎవడు నేకాలమున చూచియుండలేదు అట్టి దేవుడు కలడన్న సమాచారము మనుష్యులకు వినబడలేదు అట్టి సంగతి వారికి తెలిసియుండలేదు" (యెషయా 64:4). అబ్రాహాము అతని భక్తిని బట్టిగాని, దేవుని మాటకు అతడు చూపిన విధేయతనుబట్టి గాని అతడు నీతిమంతుడుగా తీర్చబడలేదుగాని, "ఆయనను నమ్మడము ద్వారా" మాత్రమే ఆయన నీతిమంతుడుగా తీర్చబడ్డాడు. మనందరివలెనే అబ్రాహాము కూడా పాపపు స్వభావము కలిగినవాడే. అయితే, దేవునిపైన గల అతని నమ్మకము అతనిని నీతిమంతునిగా తీర్చింది.*

👉 "విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము"(రోమా 5:1).

👉ధర్మ శాస్త్రము మూలముగా ఒక వ్యక్తి నీతిమంతుడుగా తీర్చబడలేడుగాని, ఆయనను విశ్వసించడము మూలముగా నీతిమంతునిగా తీర్చబడగలడు (అపో. కార్యములు 13:39)

👉ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.(రోమా 10:10)

👉నోవహు, లోకముమీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడయ్యాడు. దానికి కారణము అతని "విశ్వాసమే" (హెబ్రీ 11:7).

ఆయనను మనము విశ్వసించగలిగితే ఆయన తన లోపరహితమైన నీతి న్యాయములు మనకు ధరింపజేస్తాడు. శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తెరీతి గాను ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసి యున్నాడు నీతి అను పైబట్టను నాకు ధరింపజేసియున్నాడు కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది (యెషయా 61:10) ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగాచేసెను.( 2 కొరింథీ 5:21)

మనము పాపులమని, కోడెల రక్తము, మేకల రక్తము, గొర్రెల రక్తము, మన పాపములను పావన పరచలేకపోయాయని, మన పాపములకు బదులుగా, ఏ పాపమెరుగని దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మనకు బదులుగా సిలువలో యాగమయ్యాడని, తద్వారా మన పాపములు క్షమించబడి, క్రీస్తుద్వారా దేవుడు మనలను అంగీకరించాడని నమ్మాలి. ఈ మాటలు విశ్వసించిన వారెవరైనాసరే నీతిమంతులుగా తీర్చబడతారు.

దేవుడు అబ్రాహామును చేసినట్లు మనలను కూడా తన సన్నిధికి తగినవారిగా చేస్తాడు. అది ఒక్క "నమ్మడం" ద్వారానే సాధ్యం.

దేవుడు అబ్రాహామునకు విధించిన షరతులు: 1. నీ దేశమును విడచిపెట్టు, 2. నీ బంధువులను విడచిపెట్టు, 3. నీ తండ్రి యింటిని విడచిపెట్టు, 4. నేను చూపించే దేశమునకు వెళ్లుము.

దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానములు: 1, నిన్ను గొప్ప జనముగా చేసెదను, 2. నిన్ను ఆశీర్వదించెదను, 3. నీ నామమును గొప్ప చేస్తాను, 4. నీవు ఆశీర్వాదముగా వుంటావు, 5. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదిస్తాను, 6. నిన్ను దూషించేవారిని శపిస్తాను, 7. భూమి యొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించబడును.

## 4. నీతిమంతుల జీవితములనుండి ఇతరులకు బోధించే విషయాలు.

**నీతిమంతుడైన నోవహు జీవితమునుండి ఇతరులకు బోధించు విషయాలు.**

*నరులు భూమిమీద విస్తరించటం మొదలు పెట్టాక వారు చెడిపోయిన వారీగా, దేవుని భయము లేనివారిగా తయారయ్యారు .ఆ సమయములో భూమి మీద నరుల చెడుతనముకు దేవుడు సంతాపము నొంది తాను నరులను చేసినందుకు ఆయన హృదయములో నొచ్చుకున్నాడు.(ఆది 6:11,12) భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయియుండెను; భూలోకము బలాత్కారముతో నిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయి యుండెను; భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి. ఆ తరువాత నోవాహు వలన నెమ్మది కలిగినది. అంతరించి పోవలసిన మానవుల జీవితం చిగిరించబడుటకు నోవాహు కారణమైనాడు.*

*అలాంటి నోవాహు కోసం 5 విషయాలు నేర్చుకుందాం*

*1.నోవాహు దేవుని కృప పొందిన వాడు: (ఆది 6:8 "అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను") కృప అనగా ఇచ్చేది, కాపాడేది, బద్రపరిచేది.దేవుని చేత నోవాహు కుటుంబాన్ని బద్రపరిచాడు.నేటి దినాల్లో మన జీవితాలలో కూడా దేవుని కృపాద్వారా మనలను రక్షించేను. మనం ఉనికి కలిగి జీవిస్తున్నాము అంటే దేవుని కృపే. కాబట్టి ఆ కృపను కాపాడుకోవలసిన భాద్యత మనమీద ఎంతో ఉంది.*

*2.నోవాహు నీతి పరుడు:(ఆది 6:9 " నోవహు నీతిపరుడును")*

*భూమి అంతా బలాత్కారముతో నిండిపోయినా , నోవాహు మాత్రం దేవుని కొరకు తన జీవితాన్ని బద్రపరచు కున్నాడు. జాగ్రతకలిగి కాపాడు కున్నాడు. పాడైపోయిన లోకంలో తన జీవితాన్ని కాపాడుకున్నాడు.అలా దేవుని మీద తాన విశ్వాసాన్ని కనపరిచాడు.కనుక దేవుని దృష్టిలో నీతిమంతునిగా కనపడగలిగాడు. మనం కూడా మన జీవితాన్ని ఈ లోకపు అనుభవాల నుండి కాపాడుకుని, దేవుని దృష్టిలో నీతిమంతులముగాజీవిద్దాము.*

*3.నోవాహు నిండా లేనివానిగా జీవించాడు.(ఆది6:9"తన తరములో నిందారహితుడునై యుండెను.") నిందా రహితుడంటే ఎటువంటి మాటలు ఎవరిని అంకుండా,ఎటువంటి తప్పు లేనివానిగా ,దోషము లేని వానిగా జీవించాడు కనుకనే నోవాహు పై ఎవ్వరూ ఎటువంటి నిందను మోపలేని వానిగా జీవించాడు.మనం కూడా నేటి దినాలలో నిందారహితులముగా జీవించగలగాలి.*

*4. నోవాహు దేవునితో నడిచినవాడు: .(ఆది 6:9 "నోవహు దేవునితో కూడ నడచినవాడు.")*

*నోవాహు దేవునితో నడిచే వాడు అంటే ఈ లోకంలో దేవుని మాటకి ప్రదాన్యథ ఇచ్చేవాడు, ప్రార్థించే వాడు,దేవుడు ఏమి చెప్తే ఆది చేసేవాడు. నేటి దినాలలో మనం దేవుని మాట కంటే మనుష్యుల మాట ఎక్కువ ప్రదాన్యతనిస్తున్నాము. అలాగే ఈ లోకంనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ జీవితంలో ఆత్మీయతను కోల్పోతున్నాము.*

*5. నోవాహు తన కుటుంబాన్ని దేవునితో పెంచెను:*

*నోవాహు తన ముగ్గురు కుమారులను ఆత్మీయంగా నడిపించేను మరియు తన కుటుంమబమును దేవునిలో పెంచేను.దేవుని పనికొరకు ఆ కుటుంబాన్ని వాడుకున్నాడు. నేటి క్రైస్తవ కుటుంబాలలో దేవునిలో పెంచటం తక్కువ లోకంలో పెంచట ఎక్కువ. భౌతిక మైన వాటిమీద ఎక్కువ మనసు కలిగి ఉన్నారు. దేవునిలో తమ కుటుంబాన్ని వాడబడలేక పోతున్నారు కనుక మన జీవితం ఎలా ఉందో సారి చూసుకుని జీవిదాం. నోవాహు వలె అనేకులకు నెమ్మదిని కలిగి ఉండుటకు కారకులవుదాము. నోవహు దేవునితో నడిచాడు' అని బైబిలు చెబుతోంది. (ఆదికాండము 6:9 చదవండి.) ఈ మాటల్ని ఎలా అర్థము చేసుకోవాలి? దేవుడు భూమ్మీద నడిచాడనో, నోవహు ఏదోరకంగా పరలోకానికి వెళ్లాడనో దానర్థం కాదు. నోవహు తన దేవునికి లోబడ్డాడు, ఆయనను ప్రేమించాడు, ఎంతగా అంటే ఒక స్నేహితునితో కలిసి నడుస్తున్నంతగా. ఎన్నో శతాబ్దాల తర్వాత నోవహు గురించి బైబిలు ఇలా చెప్పింది: 'విశ్వాసాన్ని బట్టి అతను లోకము మీద నేరస్థాపన చేశాడు.' (హెబ్రీ. 11:7). అంతకంతకూ దిగజారుతున్న పరిస్థితుల మధ్య నోవహు పెరిగాడు. ఆయన ముత్తాత హనోకు. దేవునితో నడిచిన ఈ నీతిమంతుని రోజుల్లో లోకం చెడుగా ఉండేది. భక్తిహీనులకు దేవుడు తీర్పు తీరుస్తాడని ఆయన ప్రవచించాడు. నోవహు కాలానికి వచ్చేసరికి దుష్టత్వం తారాస్థాయికి చేరుకుంది. నిజానికి, యెహోవా దృష్టిలో భూమి పూర్తిగా చెడిపోయింది, దౌర్జన్యంతో నిండిపోయింది. (ఆది. 5:22; 6:11; యూదా 14, 15)*

ఆ తర్వాత ఉన్నట్టుండి నోవహు జీవితం ఒక్కసారిగా మలుపు తిరిగింది. యెహోవా ప్రియమైన తన సేవకునితో మాట్లాడుతూ అప్పుడున్న లోకాన్ని సమూలంగా నాశనం చేయబోతున్నానని చెప్పాడు. ఆయన నోవహుకు ఇలా ఆజ్ఞాపించాడు: "చితిసారకపు మ్రానుతో నీకొరకు ఓడను చేసికొనుము."—ఆది. 6:14. కొందరు అనుకున్నట్టు ఇది సముద్రంలో ప్రయాణించే ఓడ లాంటిది కాదు. ఎందుకంటే నోవహు చేసిన ఓడకు అమరముగానీ, తెడ్లుగానీ లేవు. పైగా దాని నిర్మాణం వంపులుగా కూడా లేదు. చెప్పాలంటే అదో పేద్ద పెట్టె. దాని పరిమాణం ఖచ్చితంగా ఎంత ఉండాలో, దాన్ని ఎలా తయారుచేయాలో యెహోవా చెప్పాడు. దాని లోపలా బయటా కీలు పూయమని కూడా చెప్పాడు. ఓడ కట్టడానికి గల కారణాన్ని యెహోవా ఇలా వివరించాడు: "ఇదిగో . . . భూమిమీదికి జలప్రవాహము రప్పించుచున్నాను. లోకమందున్న సమస్తమును చనిపోవును." అయితే యెహోవా నోవహుతో ఈ నిబంధన (ఒప్పందం) చేశాడు: "నీవును నీతోకూడ నీ కుమారులును, నీ భార్యయు, నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను." ప్రతీ జాతిలో ఆడ, మగ జంతువులను ఓడలోకి తీసుకువెళ్లమని దేవుడు నోవహుకు చెప్పాడు. ఓడలోకి వెళ్లే మనుషుల, జంతువుల ప్రాణాలు మాత్రమే సురక్షితంగా ఉంటాయి. దేవుడు నోవహుకు అప్పగించిన పని చాలా పెద్దది. ఆ ఓడను దాదాపు 437 అడుగుల పొడవుతో, 73 అడుగుల వెడల్పుతో, 44 అడుగుల ఎత్తుతో భారీగా నిర్మించాలి. సముద్రంలో ప్రయాణించే నేటి భారీ ఓడలకన్నా అదెంతో పెద్దది.

నోవహు సాకులు చెప్పి ఆ పని తప్పించుకున్నాడా? చాలా కష్టంగా ఉందంటూ గొణిగాడా? పనిని సులభతరం చేసుకోవడానికి తనకు నచ్చిన పద్ధతిలో కట్టుకుంటూ పోయాడా? బైబిలు ఇలా చెబుతోంది: "నోవహు అట్లు చేసెను, దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను."—ఆది. 6:22. అది పూర్తవడానికి చాలాకాలం పట్టింది, బహుశా నలభై యాభై సంవత్సరాలు పట్టివుంటుంది. ఆ ఓడను కట్టాలంటే ముందు చెట్లను నరికి, మొద్దులను ఈడ్చుకొని రావాలి. వాటిని కావాల్సిన ఆకారాల్లో చెక్కి, ఒకదానికొకటి బిగించాలి. ఓడలో మూడు అంతస్తులు, చాలా అరలు, ఒకవైపు తలుపు ఉండాలి. పై భాగంలో కిటికీలు ఉండాలి, నీళ్లు కిందికి పోయేలా పైకప్పు కొంచెం వాలుగా ఉండాలి.—ఆది. 6:14-16. ఓడ నిర్మాణం కన్నా కష్టమైన ఏ పని నోవహు చేశాడు? దానికి ప్రజలు ఎలా స్పందించారు? సంవత్సరాలు గడుస్తున్నకొద్దీ ఓడ క్రమేణా రూపుదిద్దుకుంటోంది, ఆ పనికి తన కుటుంబ సభ్యులు కూడా నడుం బిగించడం చూసి నోవహు ఎంతో సంతోషించివుంటాడు! అయితే నోవహు చేయాల్సిన పెద్ద పని మరొకటి కూడా ఉంది, అది ఓడ నిర్మాణం కన్నా కష్టమైనది. బైబిలు ఇలా చెబుతోంది: 'నోవహు నీతిని ప్రకటించాడు.' (2 పేతురు 2:5 చదవండి.) భక్తిహీనులైన దుష్ట ప్రజలకు నాశనం ముంచుకు రాబోతుందని ధైర్యంగా హెచ్చరించే పనిలో ఆయన నాయకత్వం వహించాడు. ఆయన హెచ్చరికకు ప్రజలు ఎలా స్పందించారు? యేసుక్రీస్తు దాని గురించి మాట్లాడుతూ, వాళ్లు 'తింటూ, తాగుతూ, పెళ్లి చేసుకుంటూ' దైనందిన వ్యవహారాల్లో పూర్తిగా మునిగిపోయి ఆ హెచ్చరికను పట్టించుకోలేదని చెప్పాడు. (మత్త. 24:37-39)

చాలామంది నోవహును, ఆయన కుటుంబాన్ని ఎగతాళి చేసివుంటారు. కొందరు ఆయనను భయపెట్టివుంటారు, క్రూరంగా వ్యతిరేకించివుంటారు. ఇంకొందరు ఓడ నిర్మాణ పనికి తీవ్రమైన అవాంతరాలు తీసుకురావడానికి కూడా ప్రయత్నించివుంటారు. ఓడ బయట ఉన్న ప్రజలు నోవహును, ఆయన కుటుంబాన్ని ఎగతాళి చేస్తున్నారు. యెహోవా నోవహును ఆశీర్వదిస్తున్నాడని స్పష్టంగా కనిపిస్తున్నా ప్రజలు ఆయనను ఎగతాళి చేశారు, ఆయన హెచ్చరికను పట్టించుకోలేదు. నోవహు, ఆయన కుటుంబం నుండి నేటి క్రైస్తవ కుటుంబాలు ఏమి నేర్చుకోవచ్చు? అయినా సరే నోవహు, ఆయన కుటుంబం పట్టుదలగా ముందుకుసాగారు. ఓడ కట్టడం తెలివితక్కువ పనని, వృథాప్రయాసని అంతా అనుకున్నా వాళ్లవేవీ పట్టించుకోకుండా ఓడ కట్టడంలో నిమగ్నమైపోయారు. నోవహు, ఆయన కుటుంబం చూపించిన విశ్వాసం నుండి నేటి క్రైస్తవ కుటుంబాలు ఎంతో నేర్చుకోవచ్చు. ఎంతైనా మనం కూడా "అంత్యదినములలో" అంటే ఈ దుష్ట వ్యవస్థ అంతానికి దగ్గర్లో ఉన్నామని బైబిలు చెబుతోంది. (2 తిమో. 3:1).

మనకాలం కూడా నోవహు ఓడ నిర్మించిన కాలంలాగే ఉంటుందని యేసు చెప్పాడు. దేవుని రాజ్య సందేశాన్ని క్రైస్తవులు ప్రకటిస్తున్నప్పుడు ప్రజలు ఎగతాళి చేసినా, సరిగ్గా స్పందించకపోయినా, చివరకు హింసించినా నోవహును గుర్తుచేసుకోవడం మంచిది. ఎందుకంటే, ఇలాంటివన్నీ మనకన్నా ముందు ఆయనకే ఎదురయ్యాయి.

## 5. నీతిమంతుల జీవితములలోని మంచి, చెడు విషయాలు.

***నీతిమంతుడైన లోతు జీవితము లోని విషయాలు.***

*లోతు ఆయన కుటుంబం అబ్రాహాముతోపాటు కనాను దేశంలో నివసించేవారు. ఒకరోజు అబ్రాహాము, 'మన పశువులన్నిటికి సరిపడేంత ప్రాంతం ఇక్కడ లేదు. మనమిద్దరం విడిపోదాము. నువ్వు ఒక ప్రక్కకు వెళ్తే, నేను మరో ప్రక్కకు వెళ్తాను' అని లోతుతో చెప్పాడు. లోతు ఆ ప్రాంతాన్నంతటిని పరిశీలించాడు. నీరు సమృద్ధిగా ఉండి, పశువుల కోసం పచ్చగడ్డి విస్తారంగా ఉన్న ఒక మంచి ప్రాంతము ఆయనకు కన్పించింది. అది యొర్దాను ప్రాంతము. లోతు తన కుటుంబాన్ని తన పశువులను అక్కడకు తరలించాడు. వాళ్ళు చివరకు సొదొమ పట్టణంలో నివసించడం ప్రారంభించారు. సొదొమ ప్రజలు చాలా చెడ్డవారు. మంచివాడైన లోతు వాళ్ళను చూసి ఎంతో కలవరపడ్డాడు. దేవుడు కూడా వాళ్ళను చూసి కలతపడ్డాడు. చివరకు దేవుడు వాళ్ళ చెడుతనాన్నిబట్టి సొదొమ పట్టణాన్ని, దాని దగ్గరి పట్టణమైన గొమొర్రాను నాశనం చేయబోతున్నట్లు లోతును హెచ్చరించడానికి ఇద్దరు దూతలను పంపాడు. దూతలు లోతుతో, 'త్వరపడు! నీ భార్యను, నీ ఇద్దరు కుమార్తెలను తీసుకొని ఇక్కడనుండి పారిపో!' అని చెప్పారు. లోతు ఆయన కుటుంబం పారిపోవడంలో ఆలస్యం చేస్తుంటే దూతలే వాళ్ళ చేతులు పట్టుకొని పట్టణం బయటకు తీసుకువెళ్ళారు. అప్పుడు ఆ దూతలలో ఒకరు, 'మీ ప్రాణాలు దక్కించుకోవాలంటే పారిపొండి! వెనక్కి చూడొద్దు. చావు తప్పించుకోవడానికి ఆ పర్వతానికి పారిపొండి' అని చెప్పాడు.*

లోతు, ఆయన కుమార్తెలు సొదొమనుండి పారిపోతూ ముందుకే చూశారు. లోతు, ఆయన కుమార్తెలు ఆ మాటలకు లోబడి సొదొమ నుండి పారిపోయారు. వారు ఒక్క క్షణం కూడా ఆగలేదు, వెనక్కి చూడలేదు. కానీ లోతు భార్య మాత్రం అవిధేయత చూపించింది. వాళ్ళు సొదొమనుండి కొంత దూరం వెళ్ళిన తర్వాత, ఆమె ఆగి వెనక్కి చూసింది. అప్పుడు ఆమె ఉప్పు స్తంభమయ్యింది. చిత్రంలో ఆమె మీకు కనిపిస్తోందా? దీనినుండి మనం ఒక మంచి పాఠం నేర్చుకోవచ్చు. దేవుడు తనకు విధేయులైన వారిని రక్షిస్తాడని, ఆయనకు విధేయులు కాని వారు తమ ప్రాణాలను కోల్పోతారని అది చూపిస్తోంది.

దేవదూతలు సొదొమను దర్శించడానికిగల కారణమును లోతుకి తెలియజేస్తున్నారు. మేము ఈ చోటు నాశనము చేయవచ్చితిమి; వారినిగూర్చిన మొర యెహోవా సన్నిధిలో గొప్పదాయెను గనుక దాని నాశనము చేయుటకు యెహోవా మమ్మును పంపెనని చెప్పెను(ఆది 19 : 13 ) దేవునియొక్క న్యాయమైన తీర్పు ఆసన్నమయింది. దేవుని ఉగ్రత ఆ పట్టణములమీద (సొదొమ, గొమొఱ్ఱా, అద్మా, సెబోయీము) క్రుమ్మరించబోతున్నాడు. అది ముమ్మాటికిని న్యాయమైనదే. కారణం? వృద్ధులు మొదలుకొని బాలురవరకు, స్వలింగ సంపర్కం అనే పాపములో కొనసాగుతున్నారు (ఆది 19:4,5). ఇది ఘోరమైన పాపం. దేవుడిచ్చిన ధర్మశాస్త్రములో, ఇది మరణమునకుతగిన పాపమని చెప్పబడింది (లేవి 18:22; 20:13 ) నూతన నిబంధన కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ( రోమా 1:26,27; 1కొరింథీ 6:9; 1తిమోతి1:10; యూదా7 )

లోతు, కాబోయే అల్లుళ్లతో మాట్లాడాడు. వాళ్ళతనిని యెగతాళి చేసారు. బహుశా అతని భార్య, కుమార్తెలుకూడా ఆ పట్టణం విడచిపెట్టి రావడానికి ఒప్పుకోలేదేమో? ఇక ఎవ్వరూ రానప్పుడు నేనుమాత్రం వెళ్లడం ఎందుకు? వీరితోనే వుండిపోదామనే నిర్ణయంతో బహుశా లోతు తడవు చేస్తున్నాడేమో? లేక తాను సంపాదించిన ఆస్థిపాస్తులను విడచి రాలేకపోతున్నాడేమో తెలియదు. అయినప్పటికీ లోతు నశించిపోకుండా తప్పించుకున్నది దేవునియొక్క కృపా, కనికరములను బట్టియేతప్ప, లోతు నీతినిబట్టి కాదు (ఎఫెసి 2:4,8; 2పేతురు 3:9). ఆ దూతలు వారిని వెలుపలికి తీసికొని వచ్చిన తరువాత ఆయన నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము, నీ వెనుక చూడకుము, ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించి పోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పగా "నేను ఆ పర్వతమునకు తప్పించుకొని పోలేను; ఈ కీడు నాకు సంభవించి చచ్చిపోవుదు నేమో ఇదిగో పారిపోవుటకు ఈ ఊరు సమీపములో ఉన్నది, అది చిన్నది, నన్నక్కడికి తప్పించుకొని పోనిమ్ము అది చిన్నది గదా, నేను బ్రదుకుదునని చెప్పినప్పుడు ఆయన ఇదిగో నీవు చెప్పిన ఈ ఊరు నాశనము చేయను. ఈ విషయములో నీ మనవి అంగీకరించితిని;" (ఆది 19: 19-21). దేవుని కనికరము, అబ్రాహాము ప్రార్ధన సొదొమ గొమొర్రా పట్టణాలతోపాటు, లోతు కుటుంబం నాశనం కాకుండా రక్షించ గలిగినప్పటికి, లోతు మరొకతప్పు చేస్తున్నాడు. దేవుడు వెళ్ళమనిన ప్రాంతానికి వెళ్ళకుండా దేవునికే సలహాలిస్తున్నాడు.

దేవుడు చూపించిన పర్వతానికి వెళ్ళనంటున్నాడు. తాను నిర్ణయించుకున్న ప్రాంతానికే వెళ్ళడం కోసం ఆతురత పడుతున్నాడు. అంతేకాదు, 'ఈ కీడు నాకు సంభవించి చచ్చిపోవుదునేమో?' అంటున్నాడు. అంటే? ఆ కీడు సంభవించకుండా, ఒకవేళ, సంభవించినప్పటికీ ఆ కీడునుండి దేవుడు రక్షించలేడా? తప్పకుండా రక్షించగలడు. దేవుని మాట లోతు విననప్పటికీ, దేవుడు మాత్రం లోతు ప్రార్ధనను అంగీకరించాడు. నీవు చెప్పినట్లే చెయ్యమన్నాడు. దేవుడు కొన్ని సందర్భాలలో మనము అడిగినది కాదనకుండా ఇచ్చేస్తాడు. అయితే, దాని ప్రతిఫలం ఏమిటో తర్వాత తెలుస్తుంది. లోతు జీవితమే దానికొక గొప్ప ఉదాహరణ. దేవుడు చూపించిన పర్వతానికి వెళ్లి జీవిస్తే? అతని కుమార్తెలకు అటువంటి దుష్టతలంపులు రాకుండా, దేవుడు వారి తలంపులకు కావలి వుండేవాడేమో? వారి పట్ల దేవుని ప్రణాళిక వేరే విధంగా వుండేదేమో? దేవుడు చూపించిన పర్వతానికి వెళ్ళాడు ఎప్పుడు? తాను ఎంపిక చేసుకున్న సోయరు నచ్చనప్పుడు. కనీసం అప్పుడైనా లోతు, అబ్రాహాము దగ్గరకు వెళ్లిప్రయత్నం చేసివుంటే బాగుండేదేమో? దేవుని చిత్తాన్ని ప్రక్కనబెట్టి, దేవునికే సలహాలిచ్చి, స్వంత చిత్తం నెరవేర్చుకొని మాయని మచ్చని తెచ్చుకొని, శాపగ్రస్తమైన జీవితాన్ని జీవించారు. లోతు నీతిమంతుడుగా పేర్కొనబడినప్పటికీ (2 పేతురు 2:7), అతని నీతి కనీసం తన కుటుంబాన్ని కూడా రక్షించలేకపోయింది. కారణం? అతని ఆలోచన, దేవుని ఆలోచనతో సరితూగ లేదు. లోతు దేవునికే సలహాలిచ్చి, ఆ త్రాసులో తేలిపోయాడు. యిక్కడితో అతని చరిత్ర అర్ధాంతరంగా ముగిసిపోయింది. అతడు ఏమయ్యాడో ఇక పరిశుద్ధ గ్రంధం అతని గురించి ఎక్కడా మాట్లాడలేదు.

## 6. నీతిమంతులను ప్రభావితం చేసిన విషయాలు.

***దావీదు జీవితమును ప్రభావితం చేసిన కొన్ని సంఘటనలు. 1సమూయేలు 16:12.***

*దావీదు (1040–970 BC) (Hebrew: דָּוִד): బైబిల్ లో సమూయేలు గ్రంథములో వ్రాయబడిన ప్రకారము దావీదు ఇశ్రాయేలు, యూదా సమైఖ్య రాజ్యానికి 2వ రాజు. దావీదు ఇశ్రాయేలు సామ్రాజ్యాన్ని 1040–970 BC మధ్య పరిపాలించాడు.[1] మత్తయి సువార్త, లూకా సువార్త ప్రకారం యేసు క్రీస్తు యొక్క వంశావళికి మూలపురుషుడు.*

*సౌలు మరణించిన తరువాత మొదట యూదా వారి మీద రాజుగా ఉండి తరువాత ఇశ్రాయేలు రాజు ఇష్బోషెతు(సౌలు కుమారుడు) మరణానంతర పరిణామములలో సమైఖ్య పరచబడిన రెండు రాజ్యములకు రాజుగా ఉండెను. బైబిల్ లో వ్రాయబడిన ప్రకారము, యౌవన కాలములో గొర్రెల కాపరిగా ఉన్న దావీదు తరువాత సంగీతకారునిగాను, ప్రత్యర్థి గొలియాతును చంపడము వలన బహు కీర్థి గడించెను. రాజైన సౌలుకు ఇష్టుడుగాను, సౌలు కుమారుడైన యోనాతానుకు ఆప్త మిత్రుడుగాను ఉండెను. తరువాత దావీదునకు కలిగిన కీర్తిని బట్టి, దేవుదు అతనికి తోడుగా ఉండుటను బట్టి, ఒకవేళ దావీదు తన రాజ్య సింహాసనమును తీసికొనునేమో అని సౌలు భయపడి దావీదు మీద విషపు చూపు నిలిపెను. సౌలు, యోనాతాను యుద్ధములో హతమైన తర్వాత దావీదు యెరూషలేమును స్వాధీనపరచుకొని, దేవుని మందసమును పట్టణములోనికి తీసుకొని వచ్చి, సౌలుచే స్థాపించబడిన రాజ్యమును విస్తరింప చేసెను.*

రాజుగా, దావీదు చేసినటువంటి ఘోర తప్పిదము బత్సెబా యెడల జరిగించినటువంటి వ్యభిచారము, ఆమె భర్త అయిన ఊరియాను హత్య గావించుటకు పురికొల్పెను. దేవుడు నాతాను ప్రవక్త ద్వారా దావీదునకు తప్పు గుర్తు చేసి హెచ్చరించగా, దావీదు పశ్చాత్తపపడెను. దావీదు చేసిన పాపమును బట్టి దేవుడు దావీదును శిక్షించెను. దావీదు కుమారుడైన అబ్షాలోము తండ్రికి విరోధముగా లేచి అతని సింహాసనమును లోపరచుకొనడానికి ప్రయత్నము చెసెను. అబ్షాలోము నుండి తప్పించుకొన్నవాడై, దావీదు జెరూషలేము వీడి, మరలా అబ్షాలోము మరణము తర్వాత యెరూషలేము తిరిగి వచ్చి ఇశ్రాయేలును యేలనారంభించెను. దావీదు ఇశ్రాయేలు రాజ్యమును స్థిరపరచుటలో అనేక యుద్ధములు చేసెను. రక్తసిక్త కార్యములొనరించుట వలన, దేవుని మదిరమును కట్టుటకు దావీదును దేవుడు నిరాకరించెను. దావీదు మరణించక ముందు సొలోమోనును తన వారసునిగా ఎన్నుకొనెను. దేవుని యందు దావీదు చూపిన హృదయ పూర్వక విధేయతను, భక్తిని బట్టి, ఆదర్శమైన రాజుగా గౌరవించబడెను. రాబోయే మెస్సీయ దావీదు వంశావళి నుండి వచ్చునని ప్రవచనాత్మకముగా అనేక లేఖనములలో ప్రవచించబడెను. దావీదు రాసిన కీర్తనలు దేవుని యందు అతనికి గల హృదయ స్థితిని తెలియ జేయును.

*Ancient Near East* కు చెందిన చరిత్రకారులను బట్టి దావీదు *1000 BCE* సమయములో జీవించి ఉండవచ్చు అని పేర్కొన్నారు, ఇది చరిత్రలో దావీదు యొక్క అస్థిత్వమునకు ఆధారము.

మొదట్లో చారిత్రకమైన ఆధారము లేనప్పటికిని, దమస్కు రాజు ఇద్దరు శత్రు రాజులపైన తన యొక్క విజయమునకు జ్ఞాపకార్థముగా ప్రతిష్టించిన శిలాఫలకము *Tel Dan Stele* పై పేర్కొన్న హీబ్రూ పద సమూహము ביתדוד , *bytdwd* ను బట్టి దావీదు యొక్క అస్తిత్వము రూఢీపరచబడినది. పండితులు దీని భాషాంతర అర్థము *"House of David"*గా తర్జుమా చేసారు. అయినప్పటికిని *Ancient Near East* చరిత్రకారులు బైబిల్ లో పేర్కొన్న సమైఖ్య సామ్రాజ్యమును గూర్చిన సందేహ నివృత్తి గావించలేకపోయెను.

యూదుల యొక్క లిఖిత, మౌఖిక సంప్రదాయల్లో, బైబిలి లోని నూతన నిభంధనలో దావీదును గూర్చి అధికముగా ప్రస్తావించబడింది. ఆది క్రైస్తవులు యేసు క్రీస్తు యొక్క జీవితమును దావీదు, మెస్సీయాల సూచనలతో సరిపోల్చారు. ఆది క్రైస్తవులు యేసు క్రీస్తు యొక్క జీవితమును దావీదు, మెస్సీయాల సూచనలతో సరిపోల్చారు. యేసు దావీదు వంశావళిలో నుండి వచ్చినట్టు బైబిల్ లో పేర్కొనబడినది.

కురాన్ లో, ఇస్లామిక్ యొక్క లిఖిత, మౌఖిక సంప్రదాయల్లో కూడా దావీదును గూర్చి ప్రస్తావించబడినది. శతాబ్ధాలుగా దావీదు యొక్క వ్యక్తిత్వము, స్వభావము అన్ని సాహిత్యములలో, కళలలో స్ఫూర్తిమంతమైన పాత్రగా ఉపయోగించబడుతున్నది.

దావీదు మహా రాజు యొక్క ప్రార్ధనను గూర్చి పరిశీలిద్దాం. దేవుని చేత ఎన్నుకోబడిన ఇతను, ఒక గొర్రెల కాపరిగా గడించిన అనుభవం, ఇశ్రాయేలు ప్రజలను నడిపించడానికి ఎంతో ఉపయోగ పడింది.

చిన్న వయస్సు నుండే దావీదు సంగీతం, కవిత్వం పట్ల ఎంతో ఆకర్షితుడయ్యాడు. వీటి ద్వారానే దేవుని స్తుతించడం, ఆయన సృష్టిని మహిమ పరచడం నేర్చుకున్నాడు. ఇవే ఆయన ప్రార్థనకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

దావీదు రాజు రచించి పాడిన ఎన్నో కీర్తనలలో మనం దీనిని గమనించవచ్చు. ఒక రాజు గా మరియు ఒక బోధకునిగా దావీదు రాజు ప్రజలందరి కాపరి అయిన క్రీస్తుని రాకడను గూర్చి ముందే గ్రహించాడు.

దావీదుని జీవితం మనం పరిశీలిస్తే ఒక సమయంలో ఒక పునీతులా మరొక సమయంలో పాపాత్మునిలా అనిపిస్తాడు. అతని జీవితం ఎన్నో వైరుధ్యాలు ఉన్నా, తాను దేవునితో సంభాషిస్తూ ప్రార్థించడం మాత్రం విడువలేదు. మన జీవితాలలో కూడా ఇటువంటి పరిస్థితి అనేకసార్లు ఎదురౌతుంది. అనునిత్యం ప్రార్ధనలో గడిపితే మన వృత్తి ఏదైనా మనకు ఉన్న కష్టాలను అధికమించగలం. అప్పుడు మనం ఆ దేవుని ప్రేమలోని ఆనందాన్ని దగ్గరగా అనుభవించగలం.

## 7. నన్ను ప్రభావితం చేసిన నీతిమంతుడైన దావీదు భక్తుని జీవితము.

**దావీదు యొక్క ఏడు సుగుణములు నన్ను ప్రభావితం చేశాయి.**

*1 ) 2 సమూయేలు ఒకటవ అధ్యాయములో సౌలుమరణమును గూర్చి చదివెదము. సౌలు దావీదును ఎంత ద్వేషించాడంటే, 10 స||లకు పైగా దావీదును చంపుటకు అతనిని దేశమంతటికీ తరిమియున్నాడు. చివరకు సౌలు మరణించియున్నాడు. సౌలు ఆత్మహత్య చేసుకున్నాడని మనకు తెలియును(1 సమూయేలు 31 ). కాని ఒక అమాలేకీయుడు దావీదు వద్దకు వచ్చి దావీదుకు తనమీద దయకలుగునట్లు ఒక అబద్ధము చెప్పాడు. సౌలు విన్నపమును బట్టి అతను సౌలును చంపెనని చెప్పి మరియు సౌలుయొక్క కిరీటమును మరియు కడియమును దావీదుకు ఇచ్చాడు. దీనిని బట్టి దావీదు సంతోషించి, తనకు బహుమానమిచ్చునని అతడు అనుకొనియున్నాడు. కాని అలాకాకుండ, దావీదు తన బట్టలను చింపుకొని, సౌలు కొరకు ఆ రోజంతయు ఉపవాసము ఉండి ఏడ్చాడు (2 సమూయేలు 1 : 11 ). దేవుని అభిషేకము కలిగిన వ్యక్తిని చంపుటకు నీవేల భయపడలేదని అతనిని అడిగెను. దానిని బట్టి దావీదు ఒక యౌవ్వనస్థుని పిలిచి అతనిని చంపించెను. అబద్ధము చెప్పినందుకు అతడు తగిన మూల్యము చెల్లించాడు. అక్కడ దావీదు వైఖరిని చూడండి. దావీదును దేవుని హృదయానుసారుడుగా చేసినవాటిలో ఇది ఒకటి.*

ప్రభువైనయేసు చెప్పినమాట మనకు తెలుసును, "శత్రువులను ప్రేమించుడి. మిమ్మును ద్వేషించువారికి మేలుచేయుడి. మిమ్మును శపించినవారిని దీవించుడి. మిమ్మును బాధించువారికొరకు ప్రార్ధన చేయుడి (లూకా 6 : 27 -28 )". దావీదు అలాగే చేశాడు.

పాతనిబంధన కాలములోనే అతడు క్రొత్త నిబంధన వైఖరిని కలిగియున్నాడు. సౌలును దావీదు ద్వేషించలేదు. సౌలు అభిషేకమును కోల్పోయినప్పటికీ, "ఆయనను ముట్టనని" ఎల్లప్పుడు చెప్పియున్నాడు.

2 ) తరువాత సౌలును గూర్చి విచారిస్తూ దావీదు వ్రాశాడు. యోనాతాను దాని గూర్చి యదార్థహృదయముతో వాటిని గూర్చి మెచ్చుకొన్నాడు. తనను ద్వేషించి కీడు చేసేవారి విషయములో ఒక దైవజనుడు ఎలా ప్రవర్తించవలెనో ఇక్కడ మనము నేర్చుకొనగలము. దావీదు ఈలాగు చెప్పాడు, "ఇశ్రాయేలూ నీకు భూషణమగువారు నీ ఉన్నత స్థలముల మీద హతులైరి.............. బలాఢ్యులు పడిపోయిరి" (2 సమూయేలు 1 : 19, 25, 27 ). దావీదు తన సన్నిహిత స్నేహితుడైన యోనాతానును మెచ్చుకొనుటను మనము అర్థము చేసుకొనగలము. అనేక జయములను పొందిన సౌలును కూడా బలాఢ్యుడని మెచ్చుకొనియున్నాడు. సౌలులో ఉన్న మంచితన్నాని మెచ్చుకొని, అంతటితో దావీదు ఆపియున్నాడు. సౌలును తాను తీర్పు తీర్చకుండా దానిని దేవునికి వదలిపెట్టియున్నాడు. ఈ విషయములో దావీదు దేవుని హృదయానుసారుడుగా ఉన్నాడు. అటువంటి వ్యక్తిని దేవుడు ఎన్నుకొని, ఇశ్రాయేలు సింహాసనము మీద కూర్చుండబెట్టియున్నాడు.

*3 ) 2 సమూయేలు 2 : 1 లో "దావీదు దేవునియొద్ద విచారణ చేసెను" అని వ్రాయబడియున్నది. ప్రతి విషయములో దేవుని చిత్తమును వెదకుట దావీదు యొక్క అలవాటు (2 సమూయేలు 23 : 2-4; 30 : 8 ). 2 సమూయేలు 5 : 17 - 25 )లో, ఫిలిష్తీయులతో జరిగిన రెండు యుద్ధములను గూర్చి దావీదు దేవుని చిత్తమును వెదకియున్నాడు. రెండవసారి చుట్టు తిరిగివెళ్ళి వెనుకనుండి కొట్టమని దేవుడు చెప్పాడు. ప్రతిసారి యుద్ధము చేసే పద్ధతి(యుక్తి)ని దేవుడు మార్చాడు. దావీదు యుద్ధశూరుడైనప్పటికీ, ఆ పద్ధతిని ఎల్లప్పుడు దేవుని నుండి పొందుకొనేవాడు. అందువలన అతడు ఎల్లప్పుడు గెలిచేవాడు. ఆ దేశములో కరువు వచ్చినప్పుడు కూడా దావీదు, దేవునిని విచారించియున్నాడు(2 సమూయేలు 21 : 1 ).*

*4 ) యూదా వారు వచ్చియున్నారు మరియు దావీదు యూదావారందరి మీద రాజుగా అభిషేకించబడెను. తరువాత ఇశ్రాయేలీయులందరిమీద రాజుగా అభిషేకించబడెను (2సమూయేలు5:3-5). యూదాకు రాజైనప్పుడు దావీదుకు 30సం||లు. ఇశ్రాయేలీయులందరిని పరిపాలించుటకు 7 1/2 సం||లు వేచియున్నాడు. కాబట్టి తన జీవితములో దేవుని వాగ్దానము నేరవేరుటకు అతడు 20 సం||లకు పైగా వేచియున్నాడు. దావీదు యొక్క కనిపెట్టే సమయముకూడా దాదాపుగా అబ్రాహామునకు పట్టిన సమయమే. విశ్వాసము మరియు ఓర్పు ద్వారా దేవుని వాగ్దానములను స్వతంత్రించుకొన్న అటువంటివారిని వెంబడించుటకు మనము పిలువబడ్డాము.*

సింహాసనమును దావీదు తనకు తానుగా లాక్కొనలేదు. దేవుడు తన సమయములో ఇచ్చే వరకు అతడు వేచియున్నాడు.

5 ) 2 సమూయేలు 6 : 20 లో "తన ఇంటివారిని దీవించుటకు దావీదు తిరిగి రాగా" అని ఉన్నది. అనేక మైళ్ళు నడచి నాట్యమాడి అలసిపోయినప్పటికీ తన ఇంటివారిని దీవించుటకు వచ్చుట ఎంత రమ్యముగా ఉన్నది. ప్రతి భర్త కూడా ఉద్యోగము(పని) నుండి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు, కోపముతో వచ్చి భార్యమీద కేకలు వేయక, దీవించుటకు రావాలని నేను కోరుచున్నాను. నిందించే భార్య (మీకాలు) ఉన్నప్పటికీ, అది దావీదుకు ప్రభువులో ఉన్న ఆనందమును చల్లార్చలేకపోయినది. అతడు ఇంటిలో ప్రవేశించినవెంటనే, అతని భార్య "నీవు రాజువైయుండి ఒక సామాన్యుడి వలె నాట్యమేశావని అతనిని నిందించి మరియు అపహసించింది. దావీదు ఏమన్నాడు? నేను, నా భార్య అభిప్రాయమును లెక్కచేయను కాని నా జీవితకాలమంతయు ప్రభువు యెదుట నాట్యమాడెదను (21 వ).

6 ) 2 సమూయేలు 7 : 2 లో దేవునికి మందిరమును కట్టవలెనని దావీదు కోరియున్నాడు. అలా చేయమని తనకు ఎవరూ చెప్పలేదు. కాని తన హృదయములో ఈలాగు అనుకొన్నాడు, "నేను సుందరమైన భవనములో నివసించుచున్నాను. కాని దేవుని ప్రత్యక్షగుడారము, గుడారములోనే ఉన్నది" ఎక్కువమంది ఈలాగు ఆలోచించవలెనని నేను కోరుచున్నాను: "ప్రభువా నాకొరకు నేను ఎంతమంచి ఇల్లు కట్టుకొన్నాను. దానికొరకు ఎంత డబ్బు ఖర్చు పెట్టియున్నాను. కాని నీ పరిచర్యకు ఎంత తక్కువ ఇచ్చియున్నాను.

నీ పని(పరిచర్య) నిమిత్తము ఎంత తక్కువ ఆలోచిస్తున్నాను". తమ కోరికలను తమ సమయమును మరియు తమ డబ్బును, తమ్మును తామే సమర్పించుకొనే పనివారు దేవుని పనికి అవసరమైయున్నారు. చాలామంది విశ్వాసులు వారి కంపెనీలకు ఎక్కువగా పనిచేసి, వారి కంపెనీలకు లాభాన్ని చేకూర్చుతున్నారు. జీతము తీసుకొనకుండా మరియు ఫిర్యాదు చేయకుండ దేవుని సేవకులముగా మనము ఎక్కువగా చేయలేమా? దావీదు దేవుని హృదయానుసారుడు మరియు దేవుని మందిరము నిమిత్తము ఆలోచనకలిగియున్నాడు. మన స్వంత ఇంటి కంటే, అతనివలె దేవుని మందిరము (పరిచర్య) నిమిత్తము జీవితమంతయు ఆలోచించే అతనివంటి హృదయము మనమందరము కలిగియుందుము గాక. నీవు ఆయన మందిరము (సంఘము) నిమిత్తము శ్రద్ధ వహించినట్లయితే దేవుడు నీ ఇంటిని గూర్చి శ్రద్ధ వహించును.

7 ) దావీదు, ఇశ్రాయేలు శత్రువులందరిని ఓడించుట ద్వారా మందిరము కట్టుటకు సొలొమోనుకు అన్నిటిని సిద్ధపరచాడు. మందిరమునకు అవసరమైన బంగారమును మరియు వెండిని సమకూర్చాడు. కాని మందిరమును సొలొమోను కట్టించాడు. దానిని చేయుటకు మనము సిద్ధముగా ఉన్నామా? కష్టమైన పని అంతయు మనము చేసి, దానికి రావలసిన మెప్పును ఇతరులకు ఇవ్వగలమా? లేక ఆ మెప్పును(ఘనతను) మనమే కోరుచున్నామా? దేవుని హృదయానుసారుడైన వ్యక్తి, ఇతరులకు సులభమగునట్లు పని చేసి దాని ద్వారా వచ్చే ఘనతను వేరేవారు పొందునట్లు అనుమతించును.

## 8. సమూయేలు జీవితముతో నా జీవితమును పోల్చగలను.

***నీతిమంతుడు, ప్రార్థన పరుడైన సమూయేలు జీవితంలోని కొన్ని అనుభవాలను నాజీవితంలో కూడా కలిగి యున్నాను.***

*1సమూయేలు 15:22: 'తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పిం చుటవలన ఆయన సంతోషించునా?' మనం ఇచ్చే కానుకలు కంటే మనం చూపించే విధేయతే దేవుని హృదయాన్ని సంతోషింపజేస్తుంది.*

***నేను నా జీవితకాలమంతయు నా పూర్ణ హృదయముతో దేవుని మాటకు విధేయత చూపాలని నిర్ణయించుకున్నాను. దేవుని మాట వినుట కంటే దేవుడు మన జీవితంలో వేరొక సంగతిని బట్టి సంతోషించడు అనే సత్యాన్ని అర్థం చేసుకున్నాను.***

*సమూయేలు న్యాయాధిపతిగా, ప్రవక్తగా, యాజకునిగా విభిన్న భాద్యతలు నిర్వహించాడు. దేవుడు నన్ను అనేకరకాలుగా తన సేవలో వాడుకొనవచ్చునని గ్రహించాను.* ***దేవుడు తల పరిచర్యలో నన్ను కూడా సేవకుని గాను, సువార్త పరిచారకుని గాను, యవనస్తులను మరియు చిన్న పిల్లలను దేవునిలో బలపరచు వాని గాను పలు రీతులుగా బలపరిచి, బాధ్యతలను అప్పగించి వాడుకుంటున్నాడు.***

*'సకల జనుల మర్యాద చొప్పున' (1 సమూయేలు 1:5): మాకు కూడా రాజు కావాలని ఇశ్రాయేలీయులు దేవుని కోరారు. అది దేవుని హృదయాన్ని బాధించింది (1 సమూయేలు 8:7-9). ఇతరుల వలె ఉండాలని సాతానుడు క్రైస్తవులను ఎప్పుడూ ఒత్తిడిచేస్తాడు . ఆ ఒత్తిడిని తట్టుకొని సత్యం కొరకు, దేవుని కొరకు ప్రత్యేక జనాంగముగా మనం ఉండాలి.*

***దేవుడు అనుగ్రహించిన సంఘ పరిచర్యలోని విశ్వాసులను లోకములో ఉన్న పాప సంబంధమైన క్రియల నుండి ప్రత్యేక పరచి, దేవుని కొరకు పరిశుద్ధ జీవితమును జీవించుటకు ప్రోత్సహిస్తున్నాను. ప్రభువైన యేసుక్రీస్తు రక్తంలో కడుగబడిన మరియు నూతన జన్మ పొందిన విశ్వాసులను దేవుని కొరకు ప్రత్యేకముగా మరియు పరిశుద్ధ జీవితంను జీవించమని బోధిస్తూ వారిని హెచ్చరిస్తున్నాను.***

*ఏలీ, ఆయన కుమారులు పాపము చేసి మృత్యువాత చెందారు. పాపము వలన వచ్చు జీతము మరణము అని మనం అర్ధం చేసుకోవాలి.*

*1 సమూయేలు 6:19: బేత్షెమెషు వారు యెహోవా మందసమును తెరచి చూసి మృత్యువాత చెందారు. దేవుడు, ఆయన వస్తువుల పట్ల గౌరవము ఉండాలి. అజాగ్రత్తగా, మనకిష్టం వచ్చినట్లు ఆయన సన్నిధిలో ప్రవర్తించకూడదు.*

*సౌలు దేవుని చేత ఎన్నుకోబడినప్పటికీ అవిధేయతతో దేవుని అనుగ్రహాన్ని కోల్పోయాడు. అవిధేయత వలన మనం దేవుడు మనకొరకు ఉద్దేశించినవి ఎన్నో కోల్పోతాము.*

సమూయేలు తాను బ్రదికిన దినములన్నియు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉండెను" అని బైబిలు చెబుతోంది. (1 సమూ. 7:15-17) ఆ 20 ఏళ్ల తర్వాత, ప్రజలకు న్యాయం తీర్చడానికి, వాళ్ల ప్రశ్నలకు జవాబు చెప్పడానికి సమూయేలు ప్రతీ సంవత్సరం ఇశ్రాయేలులోని మూడు పట్టణాలను సందర్శించి, సొంతూరు రామాకు తిరిగి వచ్చేవాడని బైబిలు తెలియజేస్తోంది. సమూయేలు ఎప్పుడూ ఖాళీగా ఉండేవాడు కాదు, కాబట్టి ఆ 20 ఏళ్లలో కూడా ఆయన ఎంతో సేవచేసి ఉంటాడని అర్థమౌతోంది. సమూయేలు జీవితంలో ఓ 20 ఏళ్ల గురించి బైబిలు ఏమీ చెప్పకపోయినా, అప్పుడు కూడా ఆయన యెహోవా సేవలోనే నిమగ్నమైవుంటాడు. రెండు దశాబ్దాలు కృషి చేసిన తర్వాత సమూయేలు ప్రజలకు ఏ సందేశం ప్రకటించాడు? సమూయేలు ఇచ్చిన హామీకి ప్రజలు ఎలా స్పందించారు? ఏలీ కుమారుల అనైతికత, మోసం వల్ల ప్రజల్లో విశ్వాసం తగ్గిపోయింది. దానివల్లే, చాలామంది విగ్రహారాధన మొదలుపెట్టివుంటారు. అయితే, రెండు దశాబ్దాలు కృషి చేసిన తర్వాత సమూయేలు ప్రజలకు ఈ సందేశం ప్రకటించాడు: 'మీ పూర్ణ హృదయంతో యెహోవావైపు మళ్లితే, అన్యదేవతలను అష్తారోతు దేవతలను మీ మధ్య నుండి తీసివేసి, పట్టుదలతో యెహోవావైపు మీ హృదయాలను తిప్పి ఆయనను సేవిస్తే, ఆయన ఫిలిష్తీయుల చేతిలోనుండి మిమ్మల్ని విడిపిస్తాడు.'—1 సమూ. 7:3. ఫిలిష్తీయుల చేయి' ప్రజలకు భారంగా తయారైంది. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయుల సైన్యం చిత్తుగా ఓడిపోవడంతో, ఇక వాళ్లను అణగద్రొక్కినా తమను శిక్షించేవాళ్లు ఎవరూ ఉండరని ఫిలిష్తీయులు అనుకొనివుంటారు.

కానీ యెహోవావైపు తిరిగితే పరిస్థితి చక్కబడుతుందని సమూయేలు ఇశ్రాయేలీయులకు హామీ  ఇచ్చాడు. వాళ్లు దానికి సుముఖంగా ఉన్నారా? అవును. వాళ్లు తమ విగ్రహాలను తీసేసి, 'యెహోవాను మాత్రమే సేవించడం' మొదలుపెట్టారు. అది చూసి సమూయేలు చాలా సంతోషించాడు. ఆయన యెరూషలేముకు ఉత్తరాన పర్వతప్రాంతంలోవున్న మిస్పా అనే పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశాడు. అక్కడ సమావేశమైన ఇశ్రాయేలీయులు ఉపవాసముండి, విగ్రహారాధనకు సంబంధించి చేసిన ఎన్నో పాపాల విషయంలో పశ్చాత్తాపపడ్డారు.—1 సమూయేలు 7:4-6 చదవండి.

ఆశాభంగాలు ఎదురైనా చివరివరకు నమ్మకంగా ఉన్నాడు. షిలోహు పట్టణమంతా ఎందుకు శోకసముద్రంలో మునిగిపోయింది? సమూయేలు, షిలోహులో ప్రజలు పడుతున్న దుఃఖాన్ని చూసి తనూ ఎంతో దుఃఖపడ్డాడు. దాదాపు ఆ పట్టణమంతా శోకసముద్రంలో మునిగిపోయింది. తమ తండ్రులు, భర్తలు, కుమారులు, అన్నదమ్ముళ్లు ఇక ఇంటికి రారని విలపిస్తున్న స్త్రీల, పిల్లల ఏడుపులు ఎన్నో ఇళ్లల్లో నుండి వినిపిస్తున్నాయి. ఇశ్రాయేలీయులు ఒక యుద్ధంలో 4,000 మంది సైనికులను పోగొట్టుకున్న కొంతకాలానికే ఫిలిష్తీయుల చేతుల్లో చిత్తుగా ఓడిపోయారని, దాదాపు 30,000 మంది సైనికులు చనిపోయారని మాత్రమే మనకు తెలుసు.—1 సమూ. 4:1, 2, 10. వరుసగా చోటుచేసుకున్న ఏ విషాద సంఘటనల వల్ల షిలోహు తన వైభవాన్ని కోల్పోయింది? వాళ్ల మీద విరుచుకుపడిన విపత్తుల్లో అది ఒకటి మాత్రమే.

ప్రధానయాజకుడు ఏలీ చెడ్డ కుమారులు హొఫ్నీ, ఫీనెహాసులు పరిశుద్ధ నిబంధన మందసంతోపాటు షిలోహులో నుండి బయటకు వచ్చారు. ఈ అమూల్యమైన పెట్టె, సాధారణంగా గుడారంలాంటి మందిరంలోని అతిపరిశుద్ధ స్థలంలో ఉంటుంది. యెహోవా తన ప్రజలతో ఉన్నాడనడానికి అది గుర్తుగా ఉండేది. మందసం తమ మధ్యవుంటే చాలు విజయం తమను వరిస్తుందని మూర్ఖంగా అనుకుంటూ ప్రజలు దాన్ని యుద్ధభూమికి తీసుకువెళ్లారు. కానీ, ఫిలిష్తీయులు ఆ మందసాన్ని పట్టుకొని హొఫ్నీని, ఫీనెహాసును చంపేశారు.—1 సమూ. 4:3-11. శతాబ్దాలుగా ఆ మందసం షిలోహులోని మందిరంలో ఉండడంవల్ల ఆ మందిరానికే ఘనత వచ్చింది. అది ఇప్పుడు లేకుండా పోయింది. ఆ వార్త చెవినపడగానే, 98 ఏళ్ల ఏలీ తను కూర్చున్న పీఠం మీద నుండి వెనక్కిపడి చనిపోయాడు. అదేరోజు భర్తను కోల్పోయిన ఏలీ కోడలు కూడా ప్రసవిస్తూ చనిపోయింది. చనిపోకముందు ఆమె ఇలా అంది: "ప్రభావం ఇశ్రాయేలీయులలోనుండి చెరపట్టబడి పోయెను." నిజంగానే షిలోహుకు, పూర్వ వైభవం ఎప్పటికీ రాదు.—1 సమూ. 4:12-22. ఇశ్రాయేలీయుల మొట్టమొదటి రాజైన సౌలుది మామూలుగా మొదలై, మహాద్భుతమైన మలుపు తిరిగి, కొన్నాళ్లు ఉజ్వలంగా వెలిగి, క్రమంగా దిగజారి ఎంతో అధ్వానంగా అంతమైన జీవితం. అతని జీవితం ఈనాటికీ అందరికీ ఒక గుణపాఠం. దేశంలో ఒక మూలన సాదాసీదాగా బతుకుతున్న సౌలు ఒకరోజు దేశానికి చక్రవర్తినవుతానని కలలో కూడా ఊహించలేదు. చిన్న, పెద్ద, పేద, గొప్ప, నలుపు, తెలుపు లాంటి భేదాలు, పదాల జీవితమే నిదర్శనం.

సింహాసనాన్ని చేపట్టిన వెంటనే సౌలు అత్యంత సంక్లిష్టమైన యుద్ధాన్ని గెలిచి తన దక్షతను నిరూపించుకొని ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. అందువల్ల ఈ విజయాలకు కృతజ్ఞతగా దేవునికి గిల్గాతులో దహనబలి అర్పించేందుకు వెళ్దామని సమూయేలు ప్రవక్త సౌలును, ఇశ్రాయేలీయులనందరినీ ఆహ్వానించాడు. సౌలు, ఇశ్రాయేలీయులూ అక్కడ చేరారు. సౌలు, ఇశ్రాయేలీయులూ అక్కడ చేరారు కాని సమూయేలు రాలేదు. ఆయనకోసం ఏడురోజులు ఎదురు చూసి ఇక ప్రజలంతా వెళ్లిపోతారన్న భయంతో సౌలే దహనబలిని అర్పించాడు. అది దైవాజ్ఞలకు వ్యతిరేకం. దహనబలిని యాజకులు, ప్రవక్తలు మాత్రమే అర్పించాలి. ఎంతటి రాజైనా అది అతని పరిధిలో లేని విషయం. అది తెలుసుకున్న సమూయేలు ఉగ్రుడై రాజుగా సౌలును దేవుడు తృణీకరించాడని, త్వరలోనే మహారాజు వస్తాడని ప్రకటించాడు. సౌలు భ్రష్టత్వం అలా తొందరపాటుతో ఆరంభమైంది. తొందరపాటు దైవాజ్ఞ ఉల్లంఘించడానికి కారణమైంది. తర్వాత అతనిలో అభద్రతాభావన నెలకొంది. ప్రజలందరినీ ఒక తాటిమీద తండ్రిలాగా నడిపించవలసిందిపోయి తనకంటూ ఒక ముఠా ఏర్పరచుకున్నాడు. అమాలేకీయులను వారి పశువులతో సహా సమూలంగా నాశనం చేయమని దేవుడాజ్ఞాపిస్తే 'దేవునికి బలివ్వడానికి అన్న సాకుతో మంచి పశువుల్లో కొన్నింటిని తెచ్చి తన శాలలో పెట్టుకున్నాడు. అలా దైవాజ్ఞనే యథేచ్ఛగా ఉల్లంఘించాడు. తొందరపాటు, దైవభయం లేకపోవడం, అసూయ, పగ, కక్షసాధింపు, ఆశ్రీత పక్షపాతం, స్వార్థం ఇలా అవలక్షణాలన్నింటికీ అతని జీవితం కేరాఫ్ అడ్రస్‌గా అయింది.

## 9.ఈ బైబిల్ స్టడీ ద్వారా నేను నేర్చుకున్న విషయాలు.

*బైబిల్ నీతిమంతులను చాలసార్లు పేర్కొంటుంది. వాళ్ళను దుర్మార్గులతో పోల్చి చూపుతుంది. నీతిమంతుల్లో కనిపించే ప్రధానలక్షణం చిత్తశుద్ధి వాళ్ళ నిర్దోషులు, ధర్మాన్ని పాటించేవాళ్ళు, సత్యం పలికేవాళ్ళు, తలపుల్లోను చేతల్లోను నిర్మలంగా వుండేవాళ్లు. కనుకనే వాళ్ళకు ప్రభు మందిర ప్రవేశమూ, ప్రభు దర్శనభాగ్యమూ లభిస్తుంది, దేవుడు ఆకాశాన్నుండి భూమిమీదికి పారజూస్తాడు. ఎవరయినా నీతిమంతులు తన్నుపూజిస్తున్నారా అని పరిశీలిస్తాడు. దేవదారులాగ పెరిగి తాత్కాలికంగా వృద్ధిలోకి వచ్చినా, దుర్మార్గులేమో సర్వనాశమైపోతారు. కాని నీతిమంతుణ్ణి ప్రభువు చేయి విడువడు. అతని బిడ్డలు అడుక్కొని తినవలసిన యవసరంలేదు. ఎవరు నీతిమంతులో, ఎవరు కుటిలబద్ధలో ప్రభువుకి తెలుసు. ఆయన సరళబుద్ధి కలవానితో సరళంగాను, కపటబుద్ధి గలవానితో కపటంగాను ప్రవర్తిస్తాడు. నీతిమంతులు నానా బాధలకు గురౌతారు. ఐనా ప్రభువు వాళ్ళను విడనాడడు. ఒడ్డు చేర్చితీరతాడు. సజ్జనులకు చీకటిలో గూడ వెలుగు ప్రకాశిస్తుంది. దుర్మార్గులు ఆపదల్లో చిక్కి అణగారిపోతారు.*

*1.ప్రభూ! నీ మందిరంలో వసింపగలవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతంమీద నిలువగలవాడెవడు? నిర్దోషిగా మెలిగేవాడూ, ధర్మాన్ని పాటించేవాడూ, సత్యపాలకుడూ పరనింద చేయనివాడూ, మిత్రద్రోహం తలపెట్టనివాడూ! ఇరుగుపొరుగువాళ్ళమీద నిందలు మోపనివాడూను - కీర్త 15, 1-3*

2. ప్రభువు కొండమీది కెక్కగలవా డెవడు? ఆయన దేవళంలో అడుగు బెట్టగలవా డెవడు? తలపులలోనూ చేతలలోనూ నిర్మలుడైనవాడూ. విగ్రహారాధనకు పూనుకోనివాడూ, దొంగప్రమాణాలు చేయనివాడూను - 24, 3-4 3.ఆకాశంనుండి ప్రభువు భూమిమీదికి పారజూస్తుంటాడు నరుల్లో ఎవరైనా వివేకవంతులున్నారా అనీ, ఎవరైనా తన్ను పూజిస్తున్నారా అనీ పరిశీలిస్తుంటాడు - 14, 2 4.నేను ఓ దుర్మార్గుడు వృద్ధిలోకి రావడం జూచాను. అతడు దేవదారులాగ ఎదిగిపోయాడు నేను మళ్ళా ఆ చోటికివెళ్ళి చూద్దునుగదా అతడు గతించాడు. అతనికోసం గాలించానుగాని అతడు కన్పించలేదు – 37, 35-36.

యేసు ఈ ఉపమానం చెప్పాడు: "పరలోకరాజ్యము, తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతనియొద్దకు వచ్చి—అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగులెక్కడనుండి వచ్చినవని అడిగిరి. —ఇది శత్రువుచేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు—మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా? అని అతనిని అడిగిరి. అందుకతడు—వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితోకూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు.

*కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగనియ్యుడి; కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను."—మత్త. 13:24-30. ఈ ఉపమానంలోని వ్యక్తి ఎవరు? (బి) యేసు మంచి విత్తనాన్ని విత్తడం ఎప్పుడు మొదలుపెట్టాడు? ఎలా మొదలుపెట్టాడు? పొలంలో మంచి విత్తనాన్ని విత్తిన వ్యక్తి ఎవరు? దాని జవాబును యేసు తన శిష్యులకు చెప్పాడు: "మంచి విత్తనము విత్తువాడు మనుష్యకుమారుడు." (మత్త. 13:37) 'మనుష్యకుమారుడైన' యేసు భూపరిచర్య చేసిన మూడున్నర సంవత్సరాల్లో విత్తనాలు విత్తేందుకు పొలాన్ని సిద్ధం చేశాడు. (మత్త. 8:20; 25:31; 26:64) ఆ తర్వాత సా.శ. 33 పెంతెకొస్తు రోజు నుండి మంచి విత్తనాన్ని అంటే 'రాజ్యకుమారులను' విత్తడం మొదలుపెట్టాడు. యెహోవా ప్రతినిధిగా యేసు తన శిష్యులమీద పరిశుద్ధాత్మను కుమ్మరించి వారిని దేవుని కుమారులుగా అభిషేకించినప్పుడు ఈ విత్తే పని ఆరంభమైనట్లు తెలుస్తోంది.* (అపొ. 2:33) ఆ మంచి విత్తనం గోధుమలుగా పెరిగింది. రాజ్యంలో యేసు తోటి వారసులు, తోటి రాజులు అయ్యేవారిని పూర్తిగా సమకూర్చడానికే ఆ మంచి విత్తనం విత్తబడుతుంది.*

*ఉపమానంలో శత్రువు ఎవరు? గురుగులు ఎవరు? ఆ శత్రువు ఎవరు? గురుగులు ఎవరు? "శత్రువు అపవాది" అని, "గురుగులు దుష్టుని సంబంధులు" అని యేసు వివరించాడు. (మత్త. 13:25, 38, 39) మొక్కగా ఉన్నప్పుడు ఈ విషపూరితమైన గురుగులు చూడడానికి గోధుమల్లాగే కనిపిస్తాయి.*

*రాజ్యకుమారులమని చెప్పుకుంటూ సరైన ఫలాలను ఫలించనివారిని వర్ణించడానికి గురుగులు అనే పదం ఎంత చక్కగా సరిపోతుంది! క్రీస్తు అనుచరులమని చెప్పుకునే ఈ వేషధారులైన క్రైస్తవులు నిజానికి అపవాదియైన సాతాను 'సంతానం.'—ఆది. 3:15. గురుగులు తెరమీదకు ఎప్పుడు వచ్చారు? అప్పుడు మనుష్యులు ఏ భావంలో 'నిద్రించారు'? గురుగుల్లాంటి ఈ క్రైస్తవులు తెరమీదకు ఎప్పుడు వచ్చారు? "మనుష్యులు నిద్రించుచుండగా" అని యేసు చెప్పాడు. (మత్త. 13:25) అది ఎప్పుడు జరిగింది? అపొస్తలుడైన పౌలు ఎఫెసులోని పెద్దలతో అన్న మాటల్లో మనకు జవాబు దొరుకుతుంది: "నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు." (అపొ. 20:29, 30) ఆధ్యాత్మికంగా మెలకువగా ఉండమని ఆయన ఆ పెద్దలను ప్రోత్సహించాడు.*

*మొదటి శతాబ్దంలో భ్రష్టత్వాన్ని 'అడ్డగించిన' అపొస్తలులు ఒక్కొక్కరు చనిపోసాగారు. ఆ సమయంలో చాలామంది క్రైస్తవులు ఆధ్యాత్మిక నిద్రలోకి జారుకున్నారు. (2 థెస్సలొనీకయులు 2:3, 6-8 చదవండి.) నీతిమంతులు నిత్యజీవమునకు పోవుదురు. (మత్తయి ; 25:46). నీతిమంతులు ఎవరు? ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కాదుగాని, ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించు వారే నీతిమంతులుగా ఎంచబడుదురు. (రోమా; 2:13)*

## 10. అవగాహన ముగింపు.

*“ఆయన రాజ్యమును . . . మొదట వెదకుడి.” (మత్త. 6:33) కొండమీది ప్రసంగంలో యేసు ఇచ్చిన ఉపదేశం మన జీవితంలోని ప్రతీ రంగంలో ఆ రాజ్య ప్రభుత్వాన్ని ప్రేమిస్తున్నామని, దానికి లోబడాలనుకుంటున్నామని చూపించేందుకు ప్రయత్నిస్తాం. యేసుక్రీస్తు ఇచ్చిన ఆ ఉపదేశంలోని రెండవ భాగాన్ని అంటే ఆయన “నీతిని” అనే మాటను కూడా మనం గుర్తుంచుకోవాలి. అయితే, దేవుని నీతి అంటే ఏమిటి? దాన్ని మొదట వెదకడం అంటే అర్థమేమిటి? “నీతి” అని అనువదించబడిన మూల భాషా పదాల్ని “న్యాయం” లేదా “నిజాయితీ” అని కూడా అనువదించవచ్చు. కాబట్టి, దేవుని నీతి అంటే ఆయన సొంత ప్రమాణాల, విలువల ప్రకారం ఆయన చూపించే న్యాయం. మంచిచెడులను, తప్పొప్పులను నిర్ణయించే హక్కు సృష్టికర్తగా యెహోవాకు ఉంది. (ప్రక. 4:10, 11) అయితే, దేవుని నీతి అనేది కఠినమైన నియమాల, కట్టడల పెద్ద చిట్టా కాదు. అది ఆయన వ్యక్తిత్వంపై, ఆయన విశేష లక్షణమైన న్యాయంపై ఆధారపడివుంటుంది. ఈ న్యాయాన్ని దేవుడు తన ఇతర విశేష లక్షణాలైన ప్రేమ, జ్ఞానం, శక్తితో కలిపి చూపిస్తాడు. కాబట్టి దేవుని నీతి ఆయన చిత్తంతో, ఉద్దేశంతో ముడిపడివుంది. అంతేకాక, తన నీతిని బట్టే ఆయన తనను సేవించాలనుకునేవారి నుండి ఏదైనా ఆశిస్తాడు. దేవుని నీతిని మొదట వెదకడం అంటే అర్థమేమిటి? మనం దేవుని నీతియుక్త ప్రమాణాల ప్రకారం ఎందుకు జీవిస్తాం?*

*దేవుని నీతిని మొదట వెదకడం అంటే అర్థమేమిటి? ఒక్క మాటలో చెప్పాలంటే, దేవుణ్ణి సంతోషపెట్టేందుకు ఆయన చిత్తం చేయడమే. అలా చేయాలంటే మనం మన సొంత ప్రమాణాల ప్రకారం కాదుగానీ దేవుని పరిపూర్ణమైన ప్రమాణాల, విలువల ప్రకారం జీవించాలి. (రోమీయులు 12:2 చదవండి.) యెహోవాతో మనకు వ్యక్తిగత సంబంధం ఉంటేనే అది సాధ్యమౌతుంది. యెహోవా శిక్షిస్తాడనే భయంతో మనం ఆయన నియమాలకు లోబడము కానీ, ఆయన మీదున్న ప్రేమతో ఆయనను సంతోషపెట్టాలనుకుంటాం. అందుకే మన సొంత ప్రమాణాలను ఏర్పరచుకోకుండా ఆయన ప్రమాణాల ప్రకారం జీవించడానికి ప్రయత్నిస్తాం. మనం ఆయన ప్రమాణాల ప్రకారం జీవించడానికే రూపొందించబడ్డాం కాబట్టి అలా చేయడమే సరైనదని మనం గుర్తిస్తాం. దేవుని రాజ్యానికి రాజైన యేసుక్రీస్తులా మనం కూడా నీతిని ప్రేమించాలి.—హెబ్రీ. 1:7-9. దేవుని నీతిని వెదకడం ఎందుకు చాలా ప్రాముఖ్యం? నీతిని వెదకడం ఎంత ప్రాముఖ్యమైనది? ఈ వాస్తవం గురించి ఆలోచించండి: మంచి చెడులను నిర్ణయించే విషయంలో యెహోవాకున్న హక్కును ఆదాముహవ్వలు అంగీకరిస్తారా లేదా అన్నదే ఏదెను తోటలో వారి ముందున్న అసలు పరీక్ష. (ఆది. 2:17; 3:5) ఆ పరీక్షలో వారు విఫలమైనందువల్లే వారి పిల్లలమైన మనకు కష్టాలు, మరణం ప్రాప్తించాయి. (రోమా. 5:12) అయితే, దేవుని వాక్యం ఇలా చెబుతోంది: "నీతిని కృపను అనుసరించువాడు జీవమును నీతిని ఘనతను పొందును." (సామె. 21:21) యెహోవా నీతిని మొదట వెదకడం వల్ల ఆయనతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకుంటాం, చివరకు రక్షణ పొందుతాం.—రోమా. 3:23, 24.*

స్వనీతిపరులుగా మారే ప్రమాదం ఉంది. మనం ఈ ప్రమాదానికి దూరంగా ఉండాలి? దేవుని నీతిని మొదట వెదకడంలో సఫలులం కావాలంటే ఓ ప్రమాదానికి దూరంగా ఉండాలని రోములోని క్రైస్తవులకు పౌలు రాశాడు. తోటి యూదుల గురించి ఆయన ఇలా అన్నాడు: "వారు దేవుని యందు ఆసక్తిగలవారని వారినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను; అయినను వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు. ఏలయనగా వారు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడ లేదు." (రోమా. 10:2, 3) వారు తమ స్వనీతిని స్థాపించడం కోసం ఎక్కువగా ప్రయత్నించారు కాబట్టి దేవుని నీతిని అర్థం చేసుకోలేదని పౌలు అన్నాడు.* మనం ఎలాంటి స్వభావానికి దూరంగా ఉండాలి? ఎందుకు? మనం చేసే సేవను ఇతరులు చేసే సేవతో పోల్చుకుంటూ పోటీతత్వాన్ని చూపిస్తే మనం స్వనీతిపరులమయ్యే ప్రమాదముంది. పోటీతత్వం వల్ల మన సామర్థ్యాల విషయంలో మనకు మితిమీరిన ఆత్మ విశ్వాసం ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంది. ఒకవేళ మనం ఇలాంటి స్వభావం చూపిస్తే మనం యెహోవా నీతిని మరచిపోతాం. (గల. 6:3, 4) అయితే, యెహోవా మీద ప్రేమ ఉంటేనే మనం సరైనది చేస్తాం. స్వనీతిని నిరూపించుకోవడానికి మనం ప్రయత్నిస్తే దేవుణ్ణి ప్రేమిస్తున్నామని చెప్పుకోవడంలో అర్థముండదు.—లూకా 16:15 చదవండి. స్వనీతి గురించి యేసు ఎలా వివరించాడు? "తామే నీతిమంతులని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు" వారి విషయంలో యేసు విచారాన్ని వ్యక్తం చేశాడు. స్వనీతి గురించి వివరించేందుకు ఆయన ఈ ఉపమానాన్ని చెప్పాడు: "ప్రార్థన చేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి.

*వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి—దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవవంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు—దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను." యేసు ఈ మాటలతో ఉపమానాన్ని ముగించాడు: "అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను."—లూకా 18:9-14. 'అతి నీతిమంతులుగా' మారే ప్రమాదం కూడా ఉంది. 'అతి నీతిమంతులుగా' ఉండడమంటే ఏమిటి? అలావుంటే మనం ఏమి చేసే ప్రమాదం ఉంది? మనం దూరంగా ఉండాల్సిన మరో ప్రమాదం గురించి ప్రసంగి 7:16లో వివరించబడింది. అక్కడిలా ఉంది: "అధికముగా నీతిమంతుడవై యుండకుము; అధికముగా జ్ఞానివికాకుము; నిన్ను నీవేల నాశనము చేసికొందువు?" ఆ తర్వాత 20వ వచనంలో ఆ రచయిత, మనం ఎందుకు అలా ఉండకూడదో చెబుతూ ఇలా అన్నాడు: "పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమిమీద ఒకడైనను లేడు.*

” ‘అతి నీతిమంతునిగా’ మారే వ్యక్తి మంచి చెడుల విషయంలో సొంత ప్రమాణాల్ని ఏర్పరచుకొని వాటి ఆధారంగా ఇతరులను తీర్పుతీరుస్తాడు. కానీ, అలా చేయడం ద్వారా దేవుని ప్రమాణాలకన్నా తన సొంత ప్రమాణాలు ఉన్నతమైనవిగా చేసుకుంటున్నాడని ఆ వ్యక్తి గ్రహించడు. అంతేకాక, అలా చేయడం ద్వారా అతను దేవుని ముందు అనీతిమంతుడౌతాడు. ‘అతి నీతిమంతులుగా’ ఉండడంవల్ల మనం యెహోవా దేవుని కార్యాలను తప్పుబట్టే ప్రమాదం ఉంది. యెహోవా నిర్ణయాలు సరైనవేనా అని ప్రశ్నించే స్థితికి వచ్చామంటే ఆయనకన్నా మనమే నీతిమంతులమని అనుకోవడం ఆరంభించినట్లే. ఓ విధంగా చెప్పాలంటే, యెహోవాను కోర్టు బోనులో నిలబెట్టి తప్పొప్పుల విషయంలో మన సొంత ప్రమాణాల ఆధారంగా ఆయనకు తీర్పుతీర్చినట్లే. నిజానికి నీతి విషయంలో ప్రమాణాల్ని ఏర్పరచే హక్కు యెహోవాకే ఉంది, మనకు కాదు.—రోమా. 14:10. యోబు ఉదాహరణ చూపిస్తున్నట్లు మనం దేవునికి తీర్పుతీర్చే పరిస్థితి ఎలా తలెత్తవచ్చు? దేవునికి తీర్పు తీర్చాలని మనలో ఎవ్వరమూ కోరుకోము. అయినా, మన అపరిపూర్ణతను బట్టి అలా చేసే అవకాశం ఉంది. ఫలానిది అన్యాయమని మనకు అనిపించినప్పుడు లేదా మనం కష్టాల్ని అనుభవిస్తున్నప్పుడు అలా జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. నమ్మకస్థుడైన యోబు కూడా ఆ తప్పు చేశాడు. మొదట్లో ఆయన గురించి ఇలా చెప్పబడింది: “అతడు యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు.” (యోబు 1:1) కానీ ఆ తర్వాత ఆయన ఎన్నో విపత్తుల్ని ఎదుర్కోవడాన్ని బట్టి తనకు అన్యాయం జరిగిందని అనుకున్నాడు.

*దానివల్ల, ఆయన 'దేవునికంటే తానే నీతిమంతుడినని చెప్పుకున్నాడు.' (యోబు 32:1, 2) ఆయన తన అభిప్రాయాన్ని సరిదిద్దుకోవాల్సి వచ్చింది. కొన్నిసార్లు యోబుకు ఎదురైన పరిస్థితి మనకు కూడా ఎదురైతే మనం ఆశ్చర్యపోకూడదు. ఒకవేళ యోబులాగే మనమూ అనుకున్నట్లైతే, మనం మన అభిప్రాయాన్ని ఎలా సరిదిద్దుకోవచ్చు? ప్రతీ సందర్భంలో మనకు వాస్తవాలు పూర్తిగా తెలియవు. ఫలాని విషయంలో అన్యాయం జరిగిందని అనిపించినప్పుడు మనం ఏమి గుర్తుంచుకోవాలి?*

*యేసు ఉపమానంలోని యజమాని అన్యాయం చేశాడని కొంతమంది ఎందుకు అనుకుంటారు? మొదటిగా, ప్రతీ సందర్భంలో మనకు వాస్తవాలు పూర్తిగా తెలియవు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. యోబు విషయంలో అదే జరిగింది.*

*పరలోకంలో దేవుని ఆత్మ కుమారుల సమావేశాలు జరిగాయని ఆయనకు తెలియదు. ఆ సమావేశాల్లోనే సాతాను ఆయనను నిందించాడు. (యోబు 1:7-12; 2:1-6) నిజానికి, సాతాను వల్లే తనకు కష్టాలు వచ్చాయని యోబుకు తెలియదు. (రోమా. 10:2; 2 తిమో. 3:6, 7) ఆయన ప్రమాణాల్ని అంగీకరించి, ఆయన చిత్తానికి అనుగుణంగా జీవించడం ద్వారా మనం ఆయన "నీతిని" మొదట వెదుకుతున్నామని చూపిస్తాం.—మత్త. 6:33.*